


**కోకాపేట గౌడ భవనం నిర్మించాలి**
2 లో..

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com




**హెచ్-1 వీసాల్లో జాప్యంతో తీవ్ర ఆందోళన**
2 లో..

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | శనివారం | 27 డిసెంబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 110 | పేజీలు : 12 | వెల : 5/-

## మా అయ్య మొగోడు..



## తెలంగాణ తెచ్చిన మొనగాడు

- మా అయ్య పేరు ఎట్లయినా నేను బరాబర్ చెప్పకుంటా
- రేవంత్ రెడ్డి చిట్టినాయుడు కాదు.. భీమవరం బుల్లోడు
- దమ్ముంటే ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ .. భాషలు నేర్చుకో
- ఢిల్లీకి సంచులు మోసి పదవి కాపాడుకోవడం కాదు
- చేతనైతే ఇచ్చిన హామీలను అమలు చేసి చూపాలి
- బిఆర్ఎస్‌లో ఉంటే ఆరికెపూడి ఎక్కడికి పోయినట్లు
- సిఎం రేవంత్‌కు బీఆర్ఎస్ ఉపనేత కేటిఆర్ సవాల్

**హైదరాబాద్- నీలగిరివార్త :** కేసీఆర్ ఒక్క ప్రెస్‌మీట్‌కు సీఎం రేవంత్ రెడ్డికి ముచ్చెమటలు పట్టాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇక కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రేవంత్ రెడ్డి గుండె ఆగి చస్తాడని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లి నియోజకవర్గం అల్విన్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు దోసల అనిల్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కేటీఆర్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మా అయ్య మొగోడు.. తెలంగాణ తెచ్చిన మొనగాడు అని కేటీఆర్ అన్నారు. మా అయ్య పేరు బరాబర్ చెప్పుకుంటానని స్పష్టం చేశారు. నీ లెక్క సంచులు మోసుకుంటే నీ పిల్లలు చెప్పుకోరు అని విమర్శించారు. రేవంత్ రెడ్డిని కొడంగల్‌లో ఎమ్మెల్యేగా గెలవకుండా చేసే బాధ్యత మాది అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి భాషను చూస్తే పిల్లలు నేర్చుకునే పరిస్థితి ఉందని అన్నారు. నేను గుంటూరులో చదువుకుంటే నీకేం బాధరా అని ప్రశ్నించారు. నేను హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్ భాష నేర్చుకున్నా.... నువ్వు కూడా నేర్చుకో అని అన్నారు. నేను గుంటూరులో ఇంటర్ చదువుకున్నా.. నీ అల్లుడు ఆంధ్రోడే కదా అని ప్రశ్నించారు. ఇక చిట్టినాయుడు కాదు.. భీమవరం బుల్లోడు అని ఎద్దేవా చేశారు. పాలమూరు ? రంగారెడ్డి డీపీఆర్‌ను వెనక్కి పంపితే ఏం చేస్తున్నావని కేసీఆర్ అడిగారని తెలిపారు. 10 శాతం పనులు పూర్తి చేసి సాగునీరు ఇవ్వాలని

మిగతా 2వ పేజీలో..



## ప్రభుత్వంపై కెసిఆర్ సమరశంఖం

- నిధులు, నీళ్ల, నియామకాలపై మరోమారు జంగ్
- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో భారీ బహిరంగ సభలు
- పాలమూరు-రంగారెడ్డికి అన్యాయంపై నిలదీసే వ్యూహ రచన
- నల్గొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, జిల్లాల ముఖ్య నేతలతో కేసీఆర్ సమీక్ష



**గజ్వేల్- నీలగిరివార్త:** పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలోతెలంగాణ ప్రభు త్వం అనసరిస్తున్న విధానాలపై బీఆర్ఎస్ అధి నేత కేసీఆర్ సమర శంఖం పూరించా రు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామీ ణ ప్రాంతాల్లో పార్టీ ఆశించిన ఫలితాలను సాధించ లేకపోయిన నేపథ్యంలో, మళ్ళీ 'నీళ్లు- నిధులు - నియామకాలు' అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని కేసీఆర్ కృత నిశ్చయంతో ఉన్నా రు. సిఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా నుంచే సమ రం పూరిం చలని చూస్తు న్నట్లుగా తెలు స్తోంది. శుక్రవారం ఎర్ర వల్లిలోని తన నివాసం లో ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, రంగా రెడ్డి జిల్లాల ముఖ్య నేత లతో ఆయన సుదీర్ఘంగా సమావేశమై పార్టీ భవిష్యత్తు కార్యాచరణను ఖరారు చేశారు. ప్రధా నంగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు సం బంధించి కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ నీటి కేటాయింపు లకు అంగీకరించడం ద్వారా దక్షిణ తెలంగాణ

మిగతా 2వ పేజీలో..

## డీలిమిటేషన్ ఫైనల్!

- జిహెచ్ఎంసి పునర్విభజన పక్రియ పూర్తి
- డీలిమిటేషన్‌కు తుది నోటిఫికేషన్‌ను విడుదల




**హైదరాబాద్- నీలగిరివార్త:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పాలనా యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత కీలకమైన పునర్విభజన పక్రియను పూర్తి చేసింది. పెరుగుతున్న నగర జనాభాకు అనుగుణంగా పౌర సేవలను వేగవంతం చేసే ఉద్దేశంతో జిహెచ్ఎంసి డీలిమిటేషన్‌కు సంబంధించి ప్రభుత్వం తుది నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ నూతన సంస్కరణల ప్రకారం భాగ్యనగరంలో ప్రస్తుతం ఉన్న 150 డివిజన్ల సంఖ్యను ఏకంగా 300కు పెంచుతూ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. కేవలం డివిజన్ల సంఖ్యనే కాకుండా, పాలనా సౌలభ్యం కోసం ప్రస్తుతం ఉన్న 6 జోన్లను 12కు, 30 సర్కిళ్లను 60కి పెంచుతున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ మార్పుల వల్ల ఉప్పల్, కుత్బుల్లాపూర్, మల్కాజగిరి, శంషాబాద్, గోల్కొండ ,

మిగతా 2వ పేజీలో..



## 42శాతం రిజర్వేషన్లతో జడ్పీటీసీ ఎన్నికలు

- సిఎం రేవంత్‌కు ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్ - నీలగిరివార్త :** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను బీసీలకు 42శాతం రిజర్వేషన్లతోనే నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డికి రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల

మిగతా 2వ పేజీలో..




## బాలవీరులు భళా!

- సాహస బాలలకు బాల పురస్కార్ అవార్డులు
- అవార్డులను అందచేసిన రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** న్యూఢిల్లీ వేదికగా 'ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్' కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఢిల్లీలో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చిన్నారులకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ పురస్కారాలు ధైర్య సాహసాలు, కళలు, సంస్కృతి, పర్యావరణం, ఇన్నోవేషన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, క్రీడలు అనే ఆరు విభాగాల్లో సృజనాత్మకత చూపించిన వారికి అందించారు. అవార్డు గెలుచుకున్న పిల్లలు, వారి తల్లిదండ్రులకు రాష్ట్రపతి అభినందనలు తెలిపారు. వారి సాహసాలు, విజ్ఞానం దేశానికి గర్వకారణం ఆమె ప్రశంసించారు. వయసుకు మించి ధైర్యసాహసాలు, ప్రతిభను ప్రదర్శించే చిన్నారులకు 'వీర్ బాల్ దివస్' సందర్భంగా ఏటా పురస్కారాలు అందిస్తారు. ఈ ఏడాది రాష్ట్రపతి భవన్‌లో ఈ

మిగతా 2వ పేజీలో..



**భారత క్రికెట్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ**
2 లో..

## కట్టుకున్న వాడే కాలయముడు

- ప్రేమించి పెళ్లి..అనుమానమే
- పెట్రోల్ పోసి భార్యకు నిప్పటించిన దుర్మార్గుడు



2 లో..

## ఎప్పటికైనా సొంతింటికి వెళ్లాల్సిందే

- ఢిల్లీ నాయకత్వం పిలుపుకోసం ఎదురు చూపు
- గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరో సంచలనం
- బీజేపీకి తానే నిజమైన సైనికుడినని వెల్లడి



**హైదరాబాద్- నీలగిరివార్త :** ఎమ్మెల్యే రాజాసింగ్ మళ్లీ వార్తల్లోకి వచ్చారు. ఎప్పికైనా సొంతింటికి వెళ్లక తప్పదని చెప్పారు. ఒక కుటుంబంలో నలుగురు అన్నదమ్ములు ఉండి, ఒక అన్నయ్య గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోతే.. ఏదో ఒక రోజు అతను ఇంటికి తిరిగి రావాల్సి ఉంటుందన్నారు. అలాగే తాను కూడా ఈ రోజు కాకపోయినా రేపైనా తన ఇంటికి తిరిగి వెళ్లాల్సి ఉంటుందని చెప్పారు. అయితే ఆ శుభ సమయం ఎప్పుడు వస్తుందో చెప్పలేనంటూ దాటవేశారు. తాను బీజేపీకినిజమైన సైనికుడిని అని తెలిపారు. ఢిల్లీ లేదా రాష్ట్ర నాయకులు తనను పిలిచిన రోజున తిరిగి పార్టీలోకి వస్తానని తేల్చి చెప్పారు. ఇంతకు ముందు కూడా తాను ఇదే అభ్యర్థన చేశానని.. ఇప్పుడు కూడా అదే అభ్యర్థన చేస్తున్నానని చెప్పారు. అసెంబ్లీలో స్వేచ్ఛ కల్పించాలని, ప్రతి ఎమ్మెల్యే, ప్రతి ఎంపీకి వారి నియోజకవర్గంలో స్వేచ్ఛ ఇవ్వాలని.. అప్పుడే బీజేపీ భవిష్యత్తులో అధికారంలోకి రాగలదని రాజాసింగ్ అన్నారు. ఈరోజు కాకపోయినా రేపైనా తనకు ఢిల్లీ పెద్దల నుండి లేదా రాష్ట్ర పెద్దల నుంచి పిలుపు వస్తుందని ఖచ్చితంగా తెలుసని చెప్పారు. వారి నుంచి ఫోన్ వస్తే.. తాను ఒకటే ఒక రిక్వెస్ట్ చేస్తానని అన్నారు. తమకు పార్టీ పెద్ద నాయకులు నుంచి స్వేచ్ఛ ఇవ్వండి అని కోరతానని చెప్పారు. అలా స్వేచ్ఛ ఇచ్చిన తర్వాత.. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలతో తాము ఏ విధంగా

మిగతా 2వ పేజీలో..

## రాజకీయ ముసుగులో రౌడీయిజం సహించం

- రప్పారప్పా అంటూ జంతుబలులు..రక్తాభిషేకాలా
- ఇలాంటి దుర్మార్గాలను సహించబోం
- జిల్లా పోలీస్ కార్యాలయం ప్రారంభంలో చంద్రబాబు



**తిరుపతి- నీలగిరివార్త :** హత్య చేసే వారికి పోస్ట్‌మార్టం తప్పదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గట్టిగా హెచ్చరిక ఇచ్చారు. శుక్రవారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సీఎం ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాజకీయ ముసుగులో చేసే నేరాలు అంగీకరించేది లేదన్నారు. పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైసీపీ హయాంలో మళ్ళీ రౌడీయిజం పెరిగిందని... అదే సరైనదని ఇంకా వాళ్ళు నమ్ముతున్నారని మండిపడ్డారు. రప్పా రప్పా... అని పోస్టర్‌లు వేసి బెదిరిస్తున్నారని ఫైర్ అయ్యారు. జంతువులను బలి ఇచ్చి, ఆ రక్తంతో పోస్టర్‌పై రక్తాభిషేకం చేయడం చూశానని.. ఇష్టారాజ్యంగా చేస్తే, ఎవరినీ

మిగతా 2వ పేజీలో..



## ఢిల్లీలో కాలుష్య నివారణ ఎలా?

- సుప్రీం చీఫ్ జస్టిస్ ఆందోళన
- పర్యావరణవేత్తలే పరిష్కారం కనుగొనాలని సూచన
- తాత్కాలిక ఉపశమన చర్యలు చేపట్టడం కంటే దీర్ఘకాలిక పరిష్కారం చూపాలని అభిప్రాయం

2 లో..

# భారత క్రికెట్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ

**రాష్ట్రపతి చేతుల మీదుగా బాల పురస్కార్ స్వీకరణ**



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** భారత క్రికెట్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. 14 ఏళ్లకే వరల్డ్ రికార్డ్స్ క్రియేట్ చేస్తున్న ఈ చిచ్చరపిడుగును.. ప్రధాన్ మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్ వరించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అతడు శుక్రవారం ఈ ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నాడు. క్రికెట్‌లో అద్భుత ప్రతిభ కనబరిచినందుకు గాను ఈ అరుదైన గౌరవం లభించింది. విజయ్ హజారే ట్రోఫీలో ఇటీవల ఎంట్రీ ఇచ్చిన వైభవ్ సూర్యవంశీ కేవలం 36 బంతుల్లోనే సెంచరీ, 84 బంతుల్లో 190 పరుగులతో చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే.

# కోకాపేట గౌడ భవనం నిర్మించాలి

**మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్**




**హైదరాబాద్- నీలగిరివార్త :** కేసీఆర్ ప్రభుత్వ హయాంలో గౌడ కులస్తుల కోసం కోకాపేటలో 5 కోట్ల రూపాయలతో కేటాయించిన 5 ఎకరాల స్థలంలో ప్రభుత్వం వెంటనే గౌడ భవనాన్ని నిర్మించాలని మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోపా)ఆధ్వర్యంలో గోపా స్వర్ణోత్సవాలను కాచిగూడ మున్నూరుకాపు సంఘం మ్యాడం అంజయ్య హాల్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్, పీసీసీ అధ్యక్షుడు మహేకుమార్‌గౌడ్, శాషనమండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్, జస్టిస్ ఈశ్వరయ్య హాజరయ్యారు. అనంతరం శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులు అర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో వైన్ షాపులలో 10 శాతం రిజర్వేషన్లు కేటాయించామన్నారు. కులవృత్తి ఆత్మగౌరవం పెంపొందించడం కోసం ట్యాంక్ బండ్‌పై నీరా కేఫ్‌ను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వం వీటిని పట్టించుకోక పోవడంతో మరుగున పడుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మిాసీ కమిాషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్, చక్రవర్తి, అంబాల నారాయణగౌడ్, కిషోర్‌గౌడ్, ప్లలె రవి, బాల్‌రాజుగౌడ్, జీవోపీఏ బండి సాయన్నగౌడ్, ప్రధాన కార్యదర్శి జివి శ్రీనివాస్‌గౌడ్, రఘునాథ్‌గౌడ్, రామ్మోహన్‌గౌడ్, మిారయ్యగౌడ్, శారద గౌడ్, ఎన్.రమేశ్‌గౌడ్, మహేశ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్-1 వీసాల్లో జాప్యంతో తీవ్ర ఆందోళన

**విదేశాంగాశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడి**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** అమెరికా హెచ్-1బీ వీసా అపాయింట్‌మెంట్ల షెడ్యూలింగ్‌లో జరుగుతున్న విపరీతమైన జాప్యం, ఆకస్మిక రద్దులపై భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. వేలాది మంది భారతీయ నిపుణులు, విద్యార్థులు ఈ సమస్య వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ అమెరికా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లింది. శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ.. ఢిల్లీ, వాషింగ్టన్‌లోని అమెరికా అధికారులతో ఈ విషయంపై చర్చించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం అమెరికా వీసా పక్రియలో నెలకొన్న అనిశ్చితి వల్ల భారతీయులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా డిసెంబర్ 15 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త నిబంధనల ప్రకారం.. వీసా దరఖాస్తుదారులు తమ సోషల్ మీడియా ఖాతాలను పబ్లిక్ చేయాల్సి రావడం, క్షుణ్ణమైన తనిఖీల వల్ల పక్రియ నెమ్మదించింది. దీనివల్ల గతంలో కొన్ని వారాల్లో పూర్తయ్యే స్టాంపింగ్ పక్రియ ఇప్పుడు ఏకంగా 2026 వరకు రీషెడ్యూల్ అవుతున్నాయి. ఈ జాప్యం వల్ల వందలాది మంది టెక్కీలు సెలవులపై భారత్‌కు వచ్చి, తిరిగి వెళ్లలేక ఇక్కడే చిక్కుకుపోయారు. కేవలం సాఫ్ట్‌వేర్ ఉద్యోగులే కాకుండా వారి కుటుంబ సభ్యులు ఉన్నత చదువుల కోసం వెళ్లే విద్యార్థులు కూడా ఈ జాప్యం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారు. అనేక మందికి ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉండగా, విద్యార్థుల విద్యా సంవత్సరం వృథా అయ్యే పరిస్థితి నెలకొంది. గూగుల్, ఆపిల్ వంటి దిగ్గజ సంస్థలు కూడా తమ భారతీయ ఉద్యోగులకు వీసా స్టాంపింగ్ లేనిదే ప్రయాణాలు చేయవద్దని ఇప్పటికే అంతర్గత హెచ్చరికలు జారీ చేశాయి. అమెరికా వీసా అపాయింట్‌మెంట్‌ల షెడ్యూలింగ్ లేదా రీషెడ్యూలింగ్‌లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తమకు అనేక ఫిర్యాదులు వచ్చినట్లు భారత విదేశాంగశాఖ పేర్కొంది. ఈ అంశం అమెరికా సార్వభౌమాధికార పరిధిలోనిదే అయినప్పటికీ.. తమ ఆందోళనలను అమెరికా అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు.

# కట్టుకున్న వాడే కాలయముడు

**పెట్రోల్ పోసి భార్యకు నిప్పటించిన దుర్మార్గుడు**

**హైదరాబాద్- నీలగిరివార్త :** హైదరాబాద్ నగరంలోని నల్లకుంటలో దారుణం జరిగింది. ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను అనుమానంతో ఓ కిరాతకుడు దారుణంగా హత్య చేశాడు. అది కూడా పిల్లల ముందే ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. భార్యపై విచక్షణారహితంగా దాడి చేయడమే కాకుండా ఆమెపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. దీంతో తీవ్రంగా గాయపడిన మహిళ అక్కడిక్కడే మృతి చెందింది. అడ్డువెళ్లిన కూతురును కూడా మంటల్లోకి తోయగా ఆమె తృటిలో తప్పించుకుంది. ఈ ఘటన స్థానికంగా సంచలనం రేపింది. నల్గొండ జిల్లా హుజురాబాద్‌కు చెందిన దంపతులు వెంకటేశ్, త్రివేణి నల్లకుంటలో నివాసం ఉంటున్నారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న వీరికి ఓ కూతురు, కుమారుడు ఉన్నారు. అయితే ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను వెంకటేశ్ తరచూ అనుమానిస్తుండే వాడు. ఈ విషయంపై భార్యను తీవ్రంగా వేధించేవాడు. వారి మధ్య తరచూ గొడవలు జరిగేవి. తాజాగా భర్త వేధింపులు తాళలేక భార్య త్రివేణి పుట్టింటికి వెళ్లింది. దీంతో అక్కడికి వెళ్లిన వెంకటేశ్.. తాను మారానని, ఇకపై బాగా చూసుకుంటానంటూ నమ్మించి త్రివేణిని హైదరాబాద్‌కు తీసుకొచ్చాడు. అయితే తీసుకొచ్చిన కొద్దిరోజులకే ఆమెను అతి దారుణంగా చంపేశాడు. ఎప్పటిలాగే అనుమానంతో భార్యతో గొడవకు దిగి విచక్షణ మరిచి ఆమెపై దాడి చేశాడు. అంతటితో ఆగకుండా త్రివేణిపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. అడ్డుకున్న కూతురినీ మంటల్లో తోసేసిన వెంకటేశ్ అక్కడి నుంచి పరారయ్యాడు. అరుపులు, కేకలు విన్న స్థానికులు వెంటనే అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేసి ఇద్దరినీ స్థానిక ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే త్రివేణి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కూతురు స్వల్పగాయాలతో బయటపడింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలించారు. కేవలం 12 గంటల్లోనే వెంకటేశ్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# ఢిల్లీలో కాలుష్య నివారణ ఎలా?

- సుప్రీం చీఫ్ జస్టిస్ ఆందోళన
- పర్యావరణవేత్తలే పరిష్కారం కనుగొనాలని సూచన
- తాత్కాలిక ఉపశమన చర్యలలు చేపట్టడం కంటే దీర్ఘకాలిక పరిష్కారం చూపాలని అభిప్రాయం
- నిపుణులపై నమ్మకం ఉందని కీలక వ్యాఖ్యలు





**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలు ష్యం రోజురోజుకూ పెరుగుతోంది. శుక్రవారం ఉదయం కూడా గాలి నాణ్యత సూచిక ప్రమాదకర స్థాయి లో నమోదైంది. అనేక ప్రాంతాల్లో ఏక్యూఐ లెవెల్స్ 400కిపైగా నమో దయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో రాజధాని నగరంలో తీవ్ర కాలుష్యంపై భారత ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కాలుష్య సంక్షో భానికి పర్యావరణ నిపుణులు సమ ర్థవంతమైన పరిష్కారాన్ని కొనుగొం టారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఓ న్యూస్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూ లో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ మాట్లా డుతూ.. 'ఢిల్లీని పీడిస్తున్న వాయు కాలుష్య సమస్యను నివారించడానికి స్వల్పకాలిక ఉపశమనం కలిగించే విధానాల కంటే.. దీర్ఘకాలిక పరిష్కా రం కోసం చర్యలు అవసరం. ప్రజారోగ్యానికి పెద్ద సవాలుగా మారు తున్న ఈ వాయు కాలుష్య సమస్యకు నిపుణులు పరిష్కారం కనుగొంటారని నాకు నమ్మకం ఉందని అన్నారు. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకారం.. శుక్రవారం ఉదయం రాజధాని నగరంలో గాలి నాణ్యత గణనీయంగా క్షీణించింది. ఉదయం 8 గంటల ప్రాంతంలో నగరంలో ఓవరాల్ ఏక్యూఐ లెవెల్స్ 305గా నమోదైంది. అత్యధికంగా ఆనంద్ విహార్ ప్రాంతంలో గాలి నాణ్యత సూచిక 390గా నమోదైంది. బవానాలో 379, నరేలా ప్రాంతంలో 356, ఆర్కే పురంలో 320గా ఏక్యూఐ నమోదైంది. నగరంలోని మరికొన్ని ప్రాంతాల్లో గాలి నాణ్యత మెరుగ్గా నమోదైంది. ద్వారకలో 253, అరబిందో మార్గ్ (258), మందిర్ మార్గ్ (234), విమానాశ్రయం (239)గా గాలి నాణ్యత నమోదైంది.




# తెలంగాణ తెచ్చిన మొనగాడు

మొదటిపేజీ తరువాయి..

అడిగారని పేర్కొన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని అడిగారు.. అందులో తప్పేముందని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయమంటే రేవంత్ రెడ్డికి కోపమొస్తుందని అన్నారు. ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికలకు ముందు కల్యాణలక్ష్మి కింద ఆడబిడ్డల పెళ్లికి రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తానని సోనియాగాంధీ మీద రేవంత్ రెడ్డి ఒట్టువేశాడని తెలిపారు. మహిళలకు రూ.2500 ఇస్తానని ప్రియాంక గాంధీ మీద ఒట్టు వేశాడని గుర్తుచేశారు. ఇవన్నీ ఎగవేసి.. ఇప్పుడు కోటి మంది మహిళలకు కోటీశ్వర్లను చేస్తానంటున్నాడని మండిపడ్డారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలంటే బ్జడెట్ సరిపోతుందా అని ప్రశ్నించారు. బ్యాగులు మోసి జైలుకెళ్లి.. పేమెంట్ కోటాలో ముఖ్యమంత్రి అయ్యాడని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ సెటైర్లు వేశారు. ఢిల్లీకి సంచులు మోసి పదవులు కాపాడుకుంటున్నాడని ఆరోపించారు. మహిళలకు ఇస్తానన్న రూ.2500 ఎక్కడపోయాయని అడిగితే నీ గుడ్లు పీకి గోటీలు ఆడుకుంటా అంటున్నాడని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వమంటే నీ లాగుల తొండలు ఇడుస్తా అంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను తిట్టాలనుకుంటే మూడు భాషల్లో పొల్లుపొల్లు తిడతానని స్పష్టం చేశారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డి ఇష్టారీతిన మొరుగుతున్నాడని అన్నారు. అమ్మ గీతమ్మ రేవంత్ రెడ్డిని కట్టేయ్.. లేదంటే ఎవరినన్న కరిచేలా ఉన్నాడని విమర్శించారు. కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి రాకుండా చేస్తానని రేవంత్ రెడ్డి శపథం చేస్తున్నాడని తెలిపారు. జనవరి 1 నుంచి మహిళలకు రూ.2500 ఇస్తానని శపథం చేయాలని రేవంత్ రెడ్డికి సూచించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ బీఆర్ఎస్‌లోనే ఉంటే.. అనిల్ రెడ్డి పార్టీలో చేరినప్పుడు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. దమ్మంటే రాజీనామా చేసి ఉప ఎన్నికకు రావాలని అరికెపూడి గాంధీకి సవాలు విసిరారు. ఎమ్మెల్యే పేరులో గాంధీ మాత్రమే ఉందని.. కానీ చేసేది భూకబ్జాలు అని విమర్శించారు. అల్విన్ కాలనీలో సమావేశం పెడతామంటే ఫంక్షన్ హాలు యజమాని బెదిరించాడని తెలిపారు. హైదరాబాద్ చరిత్రలో ఎవరితో సంబంధం లేకుండా బీఆర్ఎస్‌కు జీహెచ్ఎంసీ కార్పొరేషన్‌ను అప్పజెప్పారని కేటీఆర్ గుర్తుచేశారు. హైదరాబాద్‌లోని 23 ఎమ్మెల్యేలను గెలిపించారని అన్నారు. హైదరాబాద్ వాసులందరికీ ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పి బీఆర్ఎస్‌కు పట్టం కట్టారని తెలిపారు. 40శాతం సర్పంచ్‌లను బీఆర్ఎస్‌కు ఇచ్చారని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సరైన నాయకులకు అవకాశమిస్తామని కేటీఆర్ తెలిపారు. స్థానిక నాయకులంతా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వంతో కొట్లాడి పనులు చేయిస్తామని స్పష్టం చేశారు. కార్పొరేటర్లు గెలిస్తే కార్పొరేషన్ నిధులతో అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. హైదరాబాద్ కార్పొరేషన్‌ను మూడు ముక్కలు చేస్తారంటా అని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌ను ఎన్ని ముక్కలు చేసినా ఓట్లు వేసేది ప్రజలే అని అన్నారు. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొడుకు భూకబ్జాలు చేస్తున్నాడని కేటీఆర్ అన్నారు. మంత్రి కొడుకుపై కేసు పెట్టిన అబీబుల్లాఖాన్‌ను బదిలీ చేశారని తెలిపారు. గన్ పెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ కూతురే స్వయంగా చెప్పిందని గుర్తుచేశారు.

# ప్రభుత్వంపై కెసిఆర్ సమరశంఖం

మొదటిపేజీ తరువాయి..

రైతాంగానికి తీరని అన్యాయం చేస్తోందని కేసీఆర్ మండిపడ్డారు. ఈ అన్యాయాన్ని ఎండగట్టడమే కాకుండా, క్షేత్రస్థాయిలో రైతులను చైతన్యపరచడానికి మూడు ఉమ్మడి జిల్లాల్లో మూడు భారీ బహిరంగ సభలను నిర్వహించాలని ఈ భేటీలో నిర్ణయించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని పరిగిలో ఒక సభను, నల్గొండ జిల్లాలోని దేవరకొండ లేదా కొండమల్లేపల్లిలో రెండో సభను, మహబూబ్‌నగర్ జిల్లాలో అత్యంత భారీ స్థాయిలో మూడో సభను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే ఈ బహిరంగ సభలను ప్రారంభించాలని కేసీఆర్ నేతలకు దిశానిర్దేశర చేశారు. సంక్రాంతి పండుగ కంటే ముందే ఒక సభను నిర్వహించి, పండుగ తర్వాత మిగిలిన రెండు సభలను పూర్తి చేయాలా? లేక మూడు సభలను సంక్రాంతి తర్వాతే వరుసగా నిర్వహిం చాలా అనే అంశంపై తేదీలను త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. ముఖ్యంగా ఈ మూడు సభలకు కేసీఆర్ స్వయంగా హాజరై ప్రసంగించబోతుండటంతో అటు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. గత పదేళ్ల తమ పాలనలో చేసిన అభివృద్ధిని, ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పోలుస్తూ ప్రజల్లోకి వెళ్లాలని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో వెనకడుగు వేయకూడదని ఆయన నేతలకు స్పష్టం చేశారు. ఈ సభల ద్వారా దక్షిణ తెలంగాణలో బీఆర్ఎస్ తన పట్టును తిరిగి నిరూపించుకోవాలని చూస్తోంది.

# బాలవీరులు భళా!

మొదటిపేజీ తరువాయి..

కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా బిహార్ చిన్నోడు వైభవ్ సూర్యవంశీ సహా పలువురు చిన్నారులు 'ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్'ను అందుకున్నారు. పురస్కార గ్రహీతల్లో ఒక్కొక్కరిదీ ఒక్కో కథ. వీరిలో వ్యోమప్రియ ప్రదర్శించిన సాహసం, శ్వాన్ సింగ్ ఉదారత పలువురి హృదయాలను కదిలించింది. కరెంట్ షాక్ నుంచి ఓ బాలుడిని కాపాడబోయి ప్రాణాలు కోల్పోయిన 8 ఏళ్ల చిన్నారి వ్యోమ ప్రియ తరఫున ఆమె తల్లి అర్చనా శివరామకృష్ణన్ రాష్ట్రపతి నుంచి పురస్కారం స్వీకరించారు. ఈ సందర్భంగా కుమార్తెను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. 'నా కుమార్తె తరఫున ఈ అవార్డు తీసుకుంటున్నా. అప్పుడు మా అమ్మాయికి ఎనిమిదేళ్లు. మా అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో ఉన్న పిల్లల పార్క్‌లో మిగతా చిన్నారులతో కలిసి ఆడుకుంటోంది. అక్కడ అండర్‌గ్రౌండ్ కేబుల్‌పై ఏర్పాటు చేసిన స్లైడ్‌పై ఆడుకుం టున్న ఆరేళ్ల పిల్లాడు అకస్మాత్తుగా పడిపోయాడు. ఆ చిన్నా రిని కాపాడదామని వెళ్లిన నా కూతురుకు కరెంట్ షాక్ తగిలింది. ఆ ఘటనలో మా ప్రియతో పాటు ఆ బాలుడు కూడా ప్రాణాలు కోల్పోయాడు. కేబుల్ దెబ్బతిని ఉండటంతో స్లైడ్‌కు షాక్ రావడమే అందుకు కారణమైంది. అంత చిన్న వయసులోనే ధైర్యం ప్రదర్శించిన నా బిడ్డ ఇప్పుడు నేరుగా వచ్చి ఈ అవార్డు తీసుకొని ఉంటే ఎంతో సంతోషించేవాళ్లం అంటూ అర్చనా ఉద్వేగభరితంగా చెప్పారు. 2024 మేలో తమిళనాడులోని కొయంబత్తూరులో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. 'ఆపరేషన్ సిందూర్ సమయంలో ఓ పదేళ్ల బాలుడు మన సైనికులకు బాసటగా నిలిచాడు. అడగకముందే వారికి మంచి నీరు, పాలు, టీ, లస్సీ.. వంటివి అందిస్తూ తనవంతు సాయం చేశాడు. అతడే శ్వాన్ సింగ్. పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ జిల్లాకు చెందిన ఆ బాలుడి ధైర్యసాహసాలకి ప్రశంసించిన సైన్యం అతడి చదువు ఖర్చులు భరించేందుకు ముందుకొచ్చింది.

# డీలిమిటేషన్ ఫైనల్!

మొదటిపేజీ తరువాయి..

రాజేంద్రనగర్ ప్రాంతాలు కొత్త జోన్లుగా ఏర్పడ్డాయి. ఈ పక్రియలో భాగంగా వార్డు స్థాయి కార్యాలయాల్లో కొత్త సర్కిల్ కార్యాలయాలు, ప్రస్తుత సర్కిల్ కార్యాలయాల్లో జోనల్ కార్యాలయాలు ఏర్పాటు కానున్నాయి. ఈ పునర్విభజన పక్రియ అత్యంత పారదర్శకంగా సాగిందని, ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసిన తర్వాత ప్రజల నుండి సుమారు 6,000కు పైగా అభ్యంతరాలు రాగా, వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే ఈ తుది నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. నూతనంగా ఏర్పాటైన 12 జోన్లకు పాలనా సారథులుగా ప్రభుత్వం సమర్థులైన అధికారులను కమిషనర్లుగా నియమించింది. ఇందులో భాగంగా శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌గా హేమంత్ సహదేవరావు, కూకట్‌పల్లికి అపూర్వ చౌహాన్, కుత్బుల్లాపూర్‌కు సందీప్ సుల్తానియా బాధ్యతలు స్వీకరించనున్నారు. అదేవిధంగా చార్మినార్ జోన్‌కు ఎస్. శ్రీనివాస్ రెడ్డి, మల్కాజగిరికి సంచిత్ గంగ్వార్, ఎల్బీ నగర్‌కు హేమంత్ కేశవ్ పాటిల్ నియమితులయ్యారు. ఉప్పల్ జోనల్ కమిషనర్‌గా రాధిక గుప్త, సికింద్రాబాద్‌కు రవికిరణ్ , గోల్కొండ జోన్‌కు ముకుంద రెడ్డిలను కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విప్లవాత్మక మార్పుల ద్వారా నగర పాలన నేరుగా ప్రజల ముంగిటకే వెళ్తుందని, మౌలిక సదుపాయాల కల్పన ,ల పరిష్కారంలో గతంలో ఎన్నడూ లేని విధంగా వేగం పుంజుకుంటుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# 42శాతం రిజర్వేషన్లతో జడ్పీటీసీ ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి..

ముందు చేసిన కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థలలో అమలు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. ఇటీవల జరిగిన సర్పంచి ఎన్నికల్లో ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందన్నారు. రాబోయే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు చేసిన తర్వాత నిర్వహించాలని కోరారు. అలా చేయకుండా ఎన్నికలకు వెళితే జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరఫున పెద్దఎత్తున బీసీ ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 డిసి ప్రకారం స్థానిక సంస్థలలోని బీసీ రిజర్వేషన్ పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. బీసీలకు ఇచ్చిన హామీని సీఎం అమలు చేసి మాట నిలుపుకోవాలని, లేనిపక్షంలో బీసీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

# రౌడీయిజం సహించం

మొదటిపేజీ తరువాయి..

వదిలి పెట్టను అంటూ హెచ్చరించారు. సోషల్ మీడియాలో కొందరు చెలరేగిపోతున్నారని.. దీన్ని అంగీకరించమని స్పష్టం చేశారు. అది ఆమోదయోగ్యం కాదన్నారు. కూటమి వాళ్ళు చేయరని.. తప్పు చేసిన వారు తప్పించుకోలేరని అన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా అంతా అప్రమత్తంగా ఉండాలని.. టీటీడీ, పోలీసులు సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. తిరుపతిని నేరాలు లేని సిటీగా చూడాలని... తిరుపతి ఒక ఫ్యూచర్ సిటీ అంటూ వెల్లడించారు. ఇక్కడ నోరు పారేసుకున్న, ఇష్టారాజ్యంగా చేసినా వదిలిపెట్టనని వార్న్ చేశారు. ఇక్కడే పుట్టిన తనకు, ఇక్కడి అన్ని విషయాలు తెలుసన్నారు. తిరుపతి వేంకటేశ్వరస్వామి ఉండే ప్రాంతమని... ఈ ప్రాంత పవిత్రత కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఇక్కడ కుప్పిగంతులు వేయాలనుకున్నా వారి ఆటలు సాగవని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# సొంతింటికి వెళ్లాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

యుద్ధం చేస్తామో అంతా చూస్తారని రాజాసింగ్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాజాసింగ్ కొంతకాలం క్రితం బీజేపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఆయన ఏ పార్టీలో చేరకుండా ఒంటరిగానే ఉన్నారు. అయితే ఇటీవల ఆయన తిరిగి మళ్లీ బీజేపీలో చేరతారంటూ ఊహాగానాలు వస్తున్నాయి. ఈ విషయమై ఆయన..పార్టీ అగ్రనేతలతో చేసిన చర్చలు సఫలమైనట్లు కూడా తెలుస్తోంది. నెల రోజుల్లో ఆయన కాషాయ కండువా కప్పుకోవచ్చనే వార్తలు వస్తున్నాయి.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
శనివారం
27.12.2025

# సిపిఐ శతవసంతాల వేడుకలు ఘనంగా నిర్వహణ

- ఎల్కతుర్తి అంబేద్కర్ సెంటర్‌లో జెండా ఆవిష్కరణ

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 100వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా గులాం బతుకులు వద్దని నినదించిన పార్టీ సిపిఐ అని అన్నారు రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి నైజాం నిరంకుశ పాలనపై తుదిపోరాటం సాగించి విజయం సాధించిన ఘన చరిత్ర సిపిఐకి ఉందన్నారు పీడిత ప్రజల విముక్తి కోసం రెపరెపలాడే ఎర్రజెండా ఎనలేని త్యాగాలు చేసిందని "దున్నేవాడికే భూమి" నినాదంతో లక్షలాది ఎకరాల భూమిని భూమిలేని పేదలకు పంపిణీ చేసిన ఘనత కమ్యూనిస్టు పార్టీదేనని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఊట్కూరి రాములు కర్రే లక్ష్మణ్ సిపిఐ ఎల్కతుర్తి మండల కార్యదర్శి శనిగరపు రాజ్‌కుమార్ డి హెచ్ పి ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు నిమ్మల మనోహర్ మండల సమితి సభ్యులు తండ మొండయ్య వేముల కృష్ణకర్ మల్లయ్య మర్రిపల్లి తిరుమల పిన్ రెడ్డి మోహన్ రెడ్డి ఎంజాల పోచయ్య భాషిక ఐలయ్య తులసిరామ్ తదితరులు పాల్గొన్నారు.



# యూత్ కాంగ్రెస్ నాయకుడు ఎర్రోళ్ల చైతన్యకు జన్మదిన శుభాకాంక్షలు

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి



హుస్నాబాద్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా చైతన్యను శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్లు తినిపించారు ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలిగేటి ఇంద్రసేనారెడ్డి ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజీ యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ మంద సుమన్ గౌడ్ తదితరులు పాల్గొని చైతన్యకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు యూత్ కాంగ్రెస్ బలోపేతానికి చైతన్య మరింతగా కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు.

# సమ్మక్కసారక్క జాతర సందర్భంగా భీమేశ్వర బద్ది పోచమ్మ ఆలయాల్లో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

- వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

సమ్మక్కసారక్క జాతర ప్రారంభం కావడంతో శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం శ్రీ బద్ది పోచమ్మ ఆలయం అనుబంధ ఆలయాలకు భక్తుల రద్దీ పెరిగింది. ఈ నేపథ్యంలో ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని గౌరవనీయులు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం వేములవాడలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆలయ ఈఓ ఎల్. రమాదేవి ఆలయ అధికారులు, సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు, హల్వా పందిర్లు, క్యూలైన్లలో సక్రమమైన ఏర్పాట్లు చేయడంతో పాటు శానిటేషన్ పనులు శుభ్రంగా నిర్వహించాలని ఆదేశించారు అలాగే భక్తులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతర సందర్భంగా వచ్చే భక్తులు ప్రశాంతంగా స్వామివారి దర్శనం చేసుకునేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.







# తెలంగాణలో ఒక్కసారిగా మారిపోయిన రాజకీయ సమీకరణాలు

- కాంగ్రెస్'బలపర్చినపార్టీఅభ్యర్థులకు సర్పంచ్'ఎన్నికల్లోఅత్యధికస్థానాలు - మూడుపార్టీల్లోఒకరికొకరుబలపర్చిన సర్పంచ్ అభ్యర్థులకుమంచిస్థానాలు - సర్పంచ్ అభ్యర్థులకు పార్టీగుర్తుల కేటాయింపులేకఅయోమయం?
- పార్టీలపరస్పరమద్దతుతోగెలుపుబిపి పార్టీ స్టాండ్ ఎటువైపు?



చెన్నూరిఅన్వేషి
(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం 2014 వ సంవత్సరం ఏర్పడింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీకి భారీ ఎత్తున అసెంబ్లీ స్థానాలు వచ్చాయి.దానితో కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యాడు. ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కూడా టిఆర్ఎస్ పార్టీ భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. దానితో కేసీఆర్ రెండవ సారి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యాడు. 2023 వ సంవత్సరం డిసెంబర్ నెలలో తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి.ఈ ఎన్నిక లలో బీఆర్ఎస్ పార్టీకి పెద్ద ఎత్తున అసెంబ్లీ స్థానాలు రాలేదు. కాంగ్రెస్ పార్టీకి భారీ స్థాయిలో అసెంబ్లీ స్థానాలు వచ్చాయి. దానితో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చింది. రేవంత్ రెడ్డి ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి ముఖ్య మంత్రి గా కొనసాగుతున్నాడు. తాజాగా తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్ని కలు జరిగాయి.ఈ ఎన్నికలలో ప్రస్తుత అధికార పార్టీ అయినటువంటి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు పెద్ద ఎత్తున సర్పంచ్ పదవులు దక్కాయి. ప్రస్తుత ప్రతిపక్ష పార్టీ ఐనటువంటి బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు కూడా మంచి స్థాయిలో సర్పంచ్ పదవులు దక్కా యి. ఇక బీజేపీ పార్టీ బలపరిచిన అభ్య ర్థులకు కూడా మంచి స్థాయిలో సర్పంచు పదవులు దక్కాయి. ఇక తెలంగాణ రాష్ట్రం లో సర్పంచ్ ఎన్నికలు ముగిసిన తర్వాత బీఆర్ఎస్ పార్టీ అధినేత అయినటువంటి కే చంద్రశేఖర్ రావు ఒక ప్రెస్ మీట్ పెట్టారు. దానిలో ఆయన అనేక విషయాలు గురించి మాట్లాడారు. దెబ్బకు ఆ ప్రెస్ మీట్ వైరల్ అయింది.కెసిఆర్ స్పీచ్ తో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల్లో కూడా మంచి ఉత్సాహం వచ్చింది. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఐన రేవంత్ రెడ్డి కూడా తనదైన రీతిలో ఆ స్పీచ్ పై కౌంటర్ ఇచ్చాడు. ఇక తాజాగా జరిగిన సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ , బీఆర్ఎస్ , బీజేపీ మూడు పార్టీలకు మంచి స్థానాలు దక్కడంతో నెక్స్ట్ అసెంబ్లీ ఎన్నికలలో ఏ పార్టీ కూడా తక్కువ చేయలేం. ఏ పార్టీ అయిన మంచి అసెంబ్లీ స్థానాలను దక్కించుకునే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయ పడు తున్నారు.

# ధరలపెరుగుదల నేరాలపెరుగుదలకు దారితీస్తోంది

- సీనియర్ జర్నలిస్టు, యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్అధ్యక్షుడు సౌత్ఇండియా టైమ్స్ ప్రతినిది డా.జితేందర్ రావు తనుగుల
- ఈ మస్యల్నిపరిష్కరించకపోతే శాంతిభదత్రల ప్రమాదానికి అవకాశం - పెరుగుతున్న నేరాలరేటు నివారణకు తక్షణ సంస్కరణలు అవసరం

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

బంగారం, వెండి ధరలు నిరంతరంగా పెరుగుతున్న తీరును సమాజంలో పెరుగుతున్న ఒత్తిడితో పోల్చుతూ, పెరుగుతున్న ఆర్థిక భారం కారణంగా నేరాల రేటు కూడా పెరుగుతోందని సీనియర్ జర్నలిస్టు,తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్అధ్యక్షుడు దిసౌత్ఇండియా టైమ్స్ ప్రతినిధి డాక్టర్ జితేందర్ రావు తనుగుల హెచ్చరించారు.డాక్టర్ తనుగుల శుక్రవారం మీడియా తో మాట్లాడుతూ, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు పెరగడం వంటివి సమాజంలోని బలహీన వర్గాలను నేర కార్యకలాపాల వైపు నెట్టుతున్నాయని పేర్కొన్నారు. ప్రాథమిక అవసరాలు అందుబాటులో లేకపోవడం, ఉద్యోగ అవకాశాలు కొరతగా ఉండడం వల్ల ముఖ్యంగా యువతలో పెరిగే నిరాశ దొంగతనాలు, సైబర్ నేరాలు తదితర అక్రమాలకు దారితీస్తోందని అభిప్రాయపడ్డారు.చిన్న నేరాలు నుంచి సంఘటిత నేరాల వరకు పెరుగుదల కనిపించడం సమాజ స్థిరత్వం బలహీనపడుతున్న దానికి స్పష్టమైన సంకేతమని ఆయన తెలిపారు. న్యాయ వ్యవస్థలో జాప్యం, నైతిక విద్య లోపం, సరైన సామాజిక సహాయ వ్యవస్థలు లేకపోవడం పరిస్థితిని మరింత తీవ్రతరం చేస్తున్నాయని ఆయన అన్నారు.

### ఈసమస్యల్ని పరిష్కరించకపోతే శాంతిభద్రతల ప్రమాదానికి అవకాశం

ఉపాధి సృష్టి, ధరల నియంత్రణ, చట్టం అమలు వ్యవస్థను బలోపేతం చేయడం, విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం వంటి అంశాలపై ప్రభుత్వం సమగ్ర దృష్టి సారించాలని డా. జితేందర్ రావు తనుగుల సూచించారు. ఈ సమస్యలను సకాలంలో పరిష్కరించకపోతే తీవ్రమైన శాంతిభద్రతల సమస్యల ప్రమాదం తలెత్తే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు.

### పెరుగుతున్న నేరాలరేటు నియంత్రణ కు తక్షణ సంస్కరణలు అవసరం

సామూహిక బాధ్యత అవసరఆర్థిక అసమతుల్యత మార్కెట్లకే పరిమితం కాదుబీ అది నేరుగా సమాజం మరియు



శాంతిభద్రతలపై ప్రభావం చూపుతుంది అని పేర్కొంటూ, పెరుగుతున్న నేరాల రేటును నియంత్రించేందుకు తక్షణ సంస్కరణలు మరియు సామూహిక బాధ్యత అవసరమని ఆయన పిలుపునిచ్చారు.

# హైదరాబాద్ నల్లకుంటలో దారుణం

## భార్యనిదారుణంగా హత్యచేసినభర్త

- అనుమానంతోభార్యని దారుణంగా హత్యచేసిన భర్త
- భార్యపైఅనుమానంతోతరుచూవేధింపులు,గొడవలు

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)



ఇంట్లో పిల్లలముందే భార్యపైదాడి చేసి, పెట్రోల్ పోసి నిప్పంటించినభర్త అడ్డుకున్న కూతురినిసైతంమంటల్లో తోసేసిన పరా రైనాభర్త అరుపులు, కేకలువిన్న స్థానికులు వెంటనే ఆసుపత్రి కితరలింపు అప్పటికే భార్య మృతి. స్వల్పగాయలతో బయటపడ్డ కూతురు. ప్రేమించిపెళ్లిచేసుకున్న నల్ల గొండ జిల్లా హుజూరునగర్ కి చెందిన వెంకటేష్, త్రివేణి అను మానం తో భార్యని దారుణంగా హత్య చేసిన భర్త వీరికి ఇద్దరు పిల్లలు ఓ కూతురు, కుమారుడు భర్త వెంకటేష్ కు భార్య పై అనుమానంతో తరచూ వేధింపులు,గొడవలు.తాజాగా భర్త వేధింపులు తాళలేక అమ్మవారి ఇంటికి వెళ్లిన భార్య త్రివేణి. ఇప్పటినుండి మారు తాను అంటూ మళ్ళీ త్రివేణిని హైదరాబాద్ తీసుకువచ్చిన వెంకటేష్ హైదరాబాద్ కి వచ్చిన కొద్ది రోజులకే దారుణంగా హత్య
కేసు నమోదు చేసుకున్న నల్లకుంట పోలీ సులు.

# ఇంకెంత కాలం.. మీ నిర్లక్ష్యం..?

- జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించలేని అసమర్థ ప్రభుత్వం
ముగ్గురు మంత్రుల ఇలాఖాలోనే తీవ్ర అన్యాయం
బిజెపి తెలంగాణ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 26 :**

జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలోనే పెట్టిందని, అదేవిధంగా జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు కూడా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి తీరుతామని స్పష్టమైన హామీలు గుప్పించి మూడు సంవత్సరాలు అవుతున్న ఇంకా జర్నలిస్టులను మోసం చేస్తూనే ఉన్నారని, ఇంకెంతకాలం మీ నిర్లక్ష్యం అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం క్యాబినెట్ ఆమోదముద్ర, ప్రత్యేక జీవో, సిసిఎల్ అనుమతితో ఖమ్మం జర్నలిస్టుల ఇండ్ల స్థలాలకోసం కేటాయించిన 23.02 ఎకరాల స్థలాన్ని అప్పగించేందుకు సిద్ధపడ్డ కలెక్టర్ ను కూడా ఆపిన అసమర్ధ ప్రభుత్వం అని అన్నారు.జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధన కోసం ఇకపై రాజీలేని పోరాటమే శరణ్యమని, మీ ఈ పోరాటంలో బీజేపీ సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు స్పష్టం చేశారు. టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్-2843) ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణలతో పాటు జిల్లా నాయకులు వారి స్వగృహంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలసి, ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్ - 2843) జిల్లా నాయకత్వానికి ఆయన అభినందనలు తెలియజేస్తూ, జర్నలిస్టుల సమస్యలను రాజకీయాలకు అతీతంగా చూడాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా ఇళ్ల స్థలాల అంశంలో కొనసాగుతున్న నిర్లక్ష్య వైఖరి తీవ్రమైన ఆవేదన కలిగిస్తోందని వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లాలో పని చేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు గత ప్రభుత్వ హయాంలో క్యాబినెట్ ఆమో దంతో, ప్రత్యేక జీవో 147 ద్వారా కేటాయించిన 23.02 ఎకరాల ప్రభుత్వ భూమిని ఈ రోజు వరకు పంపిణీ చేయలేకపోవడం పాలకుల ఘోర వైఫల్యమే కాకుండా, జర్నలిస్టుల పట్ల చూపుతున్న స్పష్టమైన నిర్లక్ష్యానికి నిదర్శనమని దేవకి వాసుదేవరావు తీవ్రంగా విమర్శించారు. ఖమ్మం నుంచి ముగ్గురు మంత్రులు రాష్ట్ర కేబినెట్‌లో ఉన్నప్పటికీ, వారి ఇలాఖాలోనే రెండు దశాబ్దాల కాలంగా పోరాటం చేస్తున్న నాలుగో స్తంభానికి న్యాయం జరగకపోవడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. జీవోతో విధానపరమైన అనుమతి ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్నా, ఒక్క జర్నలిస్టు పేరు మీద కూడా ఒక పట్టా కూడా జారీ కాలేదని ,ఈ విషయంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. 'జీవో ఉంది, భూమి ఉంది, అర్హత ఉంది. అయినా జర్నలిస్టులు రోడ్డు పైకి వచ్చి పోరాడాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది?' అని ఆయన నిలదీశారు. జర్నలిస్టుల భూమిని ఆక్రమించేందుకు ఎవరైనా కుట్ర పన్నారా? అనే అనుమానాన్ని కూడా ఆయన వ్యక్తం చేశారు. ఇలాంటిదే జరిగితే ఈ విషయాన్ని ఎండగడతామని హెచ్చరించారు.ఖమ్మం జర్నలిస్టుల భూమి పంపిణీ విషయంలో అధికారులు హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీ కేసులో వచ్చిన సుప్రీంకోర్టు తీర్పు ఖమ్మం జర్నలిస్టులకు వర్తించదని రెవిన్యూ అధికారులు, న్యాయ నిపుణులు స్పష్టం చేస్తున్నా ఎందుకు జర్నలిస్టులను మభ్య పెడుతున్నారని దేవకి వాసుదేవరావు ప్రశ్నించారు. సంబంధంలేని తీర్పును అడ్డు పెట్టుకుని ఖమ్మం జర్నలిస్టుల సంక్షేమ అంశాన్ని అడ్డు కోవడం న్యాయబద్ధం కాదని, కలెక్టర్ కు ఒక్కమాట చెబితే పనయ్యే జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పంపిణీ పై మభ్యపెట్టడమేమిటని ఘాటుగా వ్యాఖ్యానించారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి శత్రువులు కాదని, ప్రజల గొంతుకగా పనిచేసే బాధ్యతాయుత వర్గమని దేవకి వాసుదేవరావు స్పష్టం చేశారు. అలాంటి వర్గాన్ని గత ప్రభుత్వాలు, ప్రస్తుత ప్రభుత్వం కూడా ఒకేలా నిర్లక్ష్యం చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతమని హెచ్చరించారు. జీవో ద్వారా కేటాయించిన 23.02 ఎకరాల భూమిని అర్హులైన ఖమ్మం జర్నలిస్టులకు వెంటనే అప్పగించేంతవరకు బీజేపీ మౌనంగా ఉండబోదని, అవసరమైతే జర్నలిస్టుల ఉద్యమాల్లో ప్రత్యక్షంగా పాల్గొని పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన తేల్చిచెప్పారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పోరాటం వ్యక్తిగత సమస్య కాదని, ఇది వృత్తి గౌరవం, భద్రతకు సంబంధించిన మౌలిక హక్కుల ఉద్యమమని పేర్కొంటూ, మంత్రులు తక్షణమే స్పందించి తమ ఇలాఖాలోనే న్యాయం జరిగేలా నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కోశాధికారి అర్వపల్లి నాగేష్, టిబిజేఏ జిల్లా అధ్యక్షుడు వందనపు సామ్రాట్ గుప్తా, జిల్లా నాయకులు ఎలుగోటి .



# ఇచ్చిన హామీల అమలులో నిర్లక్ష్యం ప్రజా ఉద్యమం తప్పదని స్పష్టం

**మార్కాపురం డిసెంబర్ 26 నీలగిరి వార్తా ప్రతినిధి**

వైసిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్.ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలులో నిర్లక్ష్యం వహిస్తుందని సయ్యద్ గౌస్ మొహిద్దిన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ లేని పక్షంలో ప్రజా ఉద్యమం తప్పదని ఆయన స్పష్టం చేశారు. ముందు ఇచ్చిన అనేక హామీలను టిడిపి కూటమి సర్కార్ విస్మరిస్తుందని విమర్శించారు. మైనార్టీలకు చెందిన దుల్హన్ పథకం, యువతకు చెందిన 3000 రూపాయల నిరుద్యోగ భృతి, 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు 1500, వాలంటీర్లకు గౌరవ వేతనం, ఉచిత ఇసుక, వంటి అనేక కీలక హామీలను కూటమి సర్కార్ నేటికీ అమలు చేయడం లేదని విమర్శించారు. ఈ హామీల గురించి ప్రశ్నిస్తే టిడిపి నేతలు బెదిరింపులకు దిగుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి బెదిరింపులకు భయపడేది లేదని ఆయన స్పష్టం చేశారు.వైసీపీ ప్రజలతోనే ఉంటుందని ప్రజల కోసం ప్రశ్నిస్తుందని ఈ క్రమంలో ఏ పరిణామాలు అయినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు.టిడిపి నేతలు బెదిరిస్తే ప్రజల తరపున ప్రశ్నించడం తాము మానుకుంటామని భ్రమిస్తే అవివేకమేనని ఆయన పేర్కొన్నారు.ప్రతిక్షణం ప్రజల కోసం కూటమి సర్కారుని నిలదీస్తూనే ఉంటామని ఈ విషయంలో వెనక్కి తగ్గేదే లేదని ఆయన స్పష్టం చేశారు. వైసీపీ నేతలపై బెదిరింపులకు దిగడం మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారిస్తే బాగుంటుందని ఆయన పలికారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే వైసీపీ ప్రజా ఉద్యమానికి తెరలేపుతుందని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో అంజుమన్- ఏ ఇస్లామీయ సంస్థ ఆస్తులను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే



లేదని అలాంటి ఆలోచనలు విరమించుకోవాలని కూటమి ప్రభుత్వానికి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ సూచించారు.

# నగరాల పేర్లు మార్చడమే అభివృద్ధి కాదని విమర్శ

**మార్కాపురం డిసెంబర్ 26 నీలగిరి వార్తా ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి.అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం భారత జాతిపిత మహాత్మా గాంధీ గారి పేరు తొలగించడం చాలా బాధాకర మైన విషయం మరియు సిగ్గుచేటు .ప్రపంచ దేశాల్లో మన జాతిపిత మహాత్మా గాంధీ జ్ఞాపకాలు భద్రపరుస్తుంటే ఈరోజు మన దేశంలో మహాత్మా గాంధీ పేరుతో ఉన్నటువంటి ఈ పథకాలను తొలగిస్తుండడం చాలా సిగ్గుచేటు. దేశ స్వతంత్రం కోసం ఉద్యమాలను నాయకత్వం వహించిన ఆ మహా నాయకుడికి అవమానం జరిగిందని నేను భావిస్తున్నా కావున ప్రభుత్వం మరోసారి ఆలోచించి మన జాతిపిత పేరు మీదనే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయవలసిందిగా కోరుతున్నాం. అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించడానికి ఎలాంటి కార్యక్రమాలు చేస్తుంది పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోయాయి నిత్యవసర సరుకులు పెరిగిపోయాయి నిరుద్యోగం ఏర్పడింది అమెరికా డాలర్ తో పోల్చుకుంటే భారతదేశ రూపాయి విలువ పతనమైపోయింది ప్రభుత్వం వీటి మీద నియంత్రణ చేయడానికి ఆలోచిస్తే బాగుంటుంది కానీ వాటిని పక్కనపెట్టి ప్రజలను దృష్టి మళ్లించడానికి ఇలాంటి పేర్ల మార్పు కార్యక్రమాలు చేపడుతుంది.గ్రామీణ ప్రాంతంలో పేదరిక నిర్మూలన కోసం, ఉపాధి కల్పించడం కోసం 2005లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం సోనియా గాంధీ నాయకత్వంలో మన్మోహన్ సింగ్ నేతృత్వంలో మహాత్మా గాంధీ పేరుతో తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని నేటి మోడీ ప్రభుత్వం నీరుగార్చే విధంగా క్రమంగా రద్దు చేయాలని దురుద్దేశంతో మహాత్మా గాంధీ పేరును సైతం ఆ పథకానికి తొలగించి కొత్త చట్టం తీసుకు వచ్చినందుకు నిరసనగా మా పంచాయతీ గ్రామస్తులు ఈ క్రింది అభ్యంతరాలు తెలియజేస్తున్నాము. 1.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు జాతిపిత మహాత్మా గాంధీని అవమానించడమే. 2.కొత్త చట్టంలో పనిని కూలీలకు హక్కుగా కాకుండా కానుకగా మార్చడం, ప్రభుత్వం ముందుగా నిర్ణయించిన పనులకే పరిమితమవడం వల్ల కూలీలు పనిని హక్కుగా పొందడం బలహీనపడుతుంది. 3.పాత చట్టం ప్రకారం 90% నిధులు కేంద్రమే బరాయిస్తూ ఉండగా కొత్త చట్టంలో 60 శాతం నిధులు మాత్రమే ఇచ్చి మిగిలిన 40% రాష్ట్రాలు సమకూర్చుకోవాలంటే రాష్ట్రాలపై ఆర్థిక భారాన్ని మోపడమే ఆర్థికంగా బలహీనంగా ఉన్న రాష్ట్రాలకు ఇది శాపంగా మారింది.ఇది ఉపాధి హామీ



చట్టాన్ని నీరుగార్చే విధంగా ఉంది. 4.వ్యవసాయ సాగు సమయంలో 60 రోజులు పథకం నిలిపేసే అధికారం రాష్ట్రాలకు ఇవ్వడం వల్ల కూలీలు బేరమాడే శక్తి తగ్గి తక్కువ వేతనాలకి వ్యవసాయ పనులకు వెళ్ళవలసి వస్తుంది. 5.రాష్ట్రాల పరిమితులను కేంద్రమే నిర్ణయించడం వల్ల ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు నిధులు తగ్గించే అవకాశం ఉంది. ఇటు వంటి కొత్త మార్పులు పేదల జీవనోపాధిని దెబ్బతీస్తాయి.

# కొత్తపేట గ్రామపంచాయతీని సందర్శించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

**బయ్యారం, నీలగిరి వార్తా ప్రతినిధి డిసెంబర్ 26.**



గంధంపల్లి - కొత్తపేట గ్రామపంచాయతీని శుక్రవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సందర్శించారు.అందులో భాగంగా సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ గ్రామ పరిధిలో ఉన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి ఆ సమస్యల పరిష్కారానికి పల శాఖల అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.-నూతన సర్పంచ్ ప్రవీణ్ నాయక్ ని సన్మానించిన జాటోత్ హుస్సేన్ నాయక్.బయ్యారం మండలం గంధంపల్లి-కొత్తపేట పంచాయతీ కి నూతన సర్పంచ్ గా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అభినందించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ నాయక్ గంధంపల్లి కొత్తపేట గ్రామ పంచాయతీకి వచ్చిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కి స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం వారితో మాట్లాడుతూ గ్రామానికి రావలసిన కేంద్ర ప్రభుత్వ నిధులు విడుదల చేయించాలని, గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. బయ్యారం మండల కేంద్రంలో శ్రీ కోదండరామ స్వామి ఫంక్షన్ హాల్ జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య గంధంపల్లి కొత్తపేట సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ ని పాలకవర్గాన్ని సన్మానించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో సహకరించిన టిడిపి మండల అధ్యక్షుడు వడ్లమూడి కోటేశ్వరరావు ని సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్,సొసైటీ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు బొమ్మకంటి రాంబాబు,చల్ల సురేష్, బోడా కృష్ణ,ఎస్ కే ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# రంగా ఆశయ సాధనకు కృషి చేయాలి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతి సందర్భంగా పార్టీలకతీతంగా శుక్రవారం రంగా విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు . పేదల పక్షపాతిగా వంగవీటి మోహనరంగా అనేక అభివృద్ధి సేవా కార్యక్రమాలు చేపట్టారని రంగా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నాయకులు కొనియాడారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు జేఏసీ మెంబర్ తోట రామకృష్ణ,కాపు నాయకులు నామన చిన్న బూరయ్య, నామన బుల్లిరాజు,గెడ్డం గాంధీ,కాపు యువత ముప్పనపల్లి వీరబాబు,సిద్ధంశెట్టి స్వామి నాయుడు ,గండేపల్లి శ్రీ హరి, గంగిరాజు దివాకర్, బాధనాల రామసూర్య,గెడ్డం దొరబాబు,నాగిరెడ్డి చిన్న మణి,కోడి పవన్,గుండెపల్లి సురేంద్ర,పెండ్యాల వెంకట ముత్యం గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన - ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు గ్రీవెన్స్ డే నిర్వహించారు నియోజకవర్గం నుండి ప్రజలు వారి సమస్యలు తెలుపుతూ 10 అర్జీలను అందజేశారు. పింఛన్లు కొరకు.. రెవిన్యూకు సంబంధించి, పలు సమస్యలు వినతులు అందించారు. సమస్యలను ప్రభుత్వ అధికారులకు తెలియజేసి వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టూమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి కంఠమణి రామకృష్ణ అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని కాపవరం సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు ఏఎంసి డైరెక్టర్ జొన్న బాలకృష్ణ వేమగిరి వెంకట్రావు పెనమాక జయరాజు కూటమి నాయకులు పాల్గొన్నారు.



# వంగవీటి మోహన్ రంగ 37వ వర్ధంతి నివాళుల కార్యక్రమంలో ఇమ్మడి కాశీనాథ్

**మార్కాపురం డిసెంబర్ 26 నీలగిరి వార్తా ప్రతినిధి.**

మార్కాపురం పట్టణం శ్రీనివాస థియేటర్ వద్ద సిద్ధం కృష్ణవేణి మరియు మర్రి ఝాన్సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ శ్రీ వంగవీటి మోహనరంగా 37వ వర్ధంతి సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసి, చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ మరియు విజయ రావు నరసింహారావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా ప్రజల కోసం పోరాడిన ధైర్యవంతుడైన నాయకుడని తెలిపారు. పేదల హక్కుల కోసం ఆయన చేసిన ఉద్యమాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలియపరిచారు. ప్రజలతో మమేకమై పనిచేసిన నేతగా వంగవీటి మోహన రంగ సేవలు ఎప్పటికీ మరువలేమని కొనియాడారు. అలాగే ఆయన ఆశయాలు, సిద్ధాంతాలను నేటి తరం కొనసాగించాల్సిన బాధ్యత ఉందని ఇమ్మడి కాశీనాథ్ అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు. కార్యకర్తలు,వీర మహిళలు అభిమానులు పాల్గొని వంగవీటి మోహనరంగా స్మృతికి ఘన నివాళులు అర్పించారు అనంతరం నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.



# బిఆర్ఎస్ సభకు వచ్చేయుచున్నా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్

బిఆర్ఎస్ సర్పంచి వార్డు సభ్యులకు సత్కారం

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 26 శ్రీలగిరి వార్తా**



రేపు అనగా 28 తేదీ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సర్పంచు ఉపసర్పంచ్ వార్డు సభ్యులకు సన్మానం మహోత్సవ కార్యక్రమానికి వచ్చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ సభలు విజయవంతం చేయాలని లింగాల మండలం దారారం గ్రామ సర్పంచ్ లావుడియా శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# చింతల్ షా థియేటర్ లో ఛాంపియన్ సినిమా విజయోత్సవ వేడుకలు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

హీరో శ్రీకాంత్ తనయుడు హీరో రోషన్ నటించిన ఛాంపియన్ సినిమా డిసెంబర్ 25వ తేదీన విడుదలై ఘన విజయాన్ని సాధించింది. ఈ సినిమా విజయోత్సవం సందర్భంగా శుక్రవారం నాడు చింతల్ లోని షా సినిమా థియేటర్ లో పంబీ వాసు 40 మంది సిబ్బందికి చీరలు, బట్టలు పంపిణీ చేశారు. హీరో శ్రీకాంత్ స్నేహితుడు పంబి వాసు, అతని స్నేహ బృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఛాంపియన్ సినిమా హిట్ అయిన సందర్భంగా ఆనందోత్సాహాలతో కేక్ కట్ చేసి ఉద్యోగులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పంబి వాసు మాట్లాడుతూ, తన స్నేహితుని తనయుడు హీరో రోషన్ కు శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని సినిమాలు తీసి విజయాల్ని సాధించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు బంటు ప్రవీణ్, మహేందర్, శ్రీనివాస్, గణేష్ ,సాజిత్, విష్ణు, నవీన్ ,సంతోష్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# గాజులరామారం లో ఘనంగా వంగవీటి మోహన్ రంగా వర్ధంతి

- వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే,
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని శ్రీకృష్ణదేవరాయ కాపు సంక్షేమ సంఘం (గాజులరామారం సర్కిల్) వారి ఆధ్వర్యంలో హెచ్ ఏ ఎల్ కాలనీ లో ఏర్పాటుచేసిన శ్రీ వంగవీటి మోహన్ రంగ వర్ధంతి కార్యక్రమంలో మోహన్ రంగా విగ్రహానికి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సామాజిక ఉద్యమ వీరుడు, రాజకీయ దురం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన్ రంగా గారని, రంగా గారు చేసిన ఎన్నో సేవా కార్యక్రమాలను కొనియాడారు. అనంతరం సంక్షేమ సంఘం వారు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆంజనేయులు, స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరిరావు, రవికాంత్, రామకృష్ణ, సోమరాజు, రంగారావు, దుర్గ, వీర బాబు, సత్య, పులి కుమార్, కృష్ణారావు, సత్యారావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి లు వారిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ , మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి , ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేష్ రెడ్డి , కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గారు, ఫ్లోర్ లీడర్ డి.రాజశేఖర్ రెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఏ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.



# ప్రజా సమస్యలకు కమ్యూనిజమే పరిష్కారం





- సిపిఐ జాతీయ సమితి సభ్యులు ఎం డి యూసుఫ్
- కుత్బుల్లాపూర్ లో ఘనంగా సి పి ఐ 101 వ ఆవిర్భావ వేడుకలు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 101 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నేడు కుత్బుల్లాపూర్ మండలంలోని వివిధ ప్రాంతాలలో సిపిఐ ఫతాకం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు ఎండి యూసుఫ్, జిల్లా కార్యదర్శి ఉమా మహేశ్ పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్లో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావం జరిగిందని భారతదేశ స్వాతంత్రం కోసం ప్రజల్ని సమీకరించి బ్రిటిష్ వారిని ఈ దేశం నుండి తరిమి కొట్టడానికి ప్రముఖ పాత్ర పోషించిందని అదేవిధంగా బ్రిటిష్ వారు వదిలిపెట్టిన సంస్థానాలను భారతదేశంలో విలీనం అయ్యేందుకు తెలంగాణలో సాయుధ పోరాటం నిర్వహించి నిజాం రజాకారులను తరిమి 10 లక్షల ఎకరాలను పంచినటువంటి చరిత్ర కమ్యూనిస్టు పార్టీ ఉన్నదని ఈ దేశంలో సోషలిస్టు వ్యవస్థ ఏర్పాటు చేయడమే సిపిఐ పార్టీ లక్ష్యం అని అన్నారు. ప్రజలందరికీ ప్రభుత్వమే విద్యను,వైద్యాన్ని, ఉపాధిని కల్పించాలని, దున్నేవానికి భూమి, అన్ని వనరుల పైన ప్రభుత్వానికే చెందాలని, ప్రజలందరికీ అన్ని రకాల సౌకర్యాలు కల్పించవచ్చని అలాంటి వ్యవస్థను కోరుకునే ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ప్రజలను కులం మతంగా విడగొట్టి తమ రాజకీయ పబ్బాన్ని గడుపుకుంటున్నాయని కావున కమ్యూనిస్టు పార్టీ లక్ష్యాన్ని ప్రజలందరికీ వివరించి కమ్యూనిస్టుల వైపు వచ్చేలా చూడాలని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో ప్రజలు పెట్టుబడిదారీ వ్యవస్థను తిరస్కరించి దాని దుష్ఫలితాలను అనుభవించి కమ్యూనిజమే అన్ని సమస్యలకు పరిష్కారం అని భావించి అనేక దేశాలలో కమ్యూనిస్టులకు అధికారమిస్తున్నారని అదే ఒరవడితో భారత దేశంలో కూడా కమ్యూనిజమే ప్రత్యామ్నాయంగా ఏర్పడుతుందని దానికోసం కార్యకర్తలు అంత కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాలకు మండల కార్యదర్శి కే స్వామి, సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు రాములు నాయకత్వం వహించగా సీనియర్ నాయకులు ఏసురత్నం సి వెంకటేష్,నరసయ్య, దుర్గయ్య ఏఐటియుసి కార్యదర్శి వి శ్రీనివాస్, మహిళా సమైక్య జిల్లాలిఅధ్యక్షురాలు హైమావతి ప్రజానాట్య మండలి అధ్యక్షుడు ప్రవీణ్, బాబు కోశాధికారి సదానంద్, సిపిఐ శాఖ కార్యదర్శిలు సాయిలు,బక్కరి మల్లేష్, కృష్ణ, నరసయ్య, వీరస్వామి, శ్రీనివాస్ చారి సహదేవరెడ్డి,కే వెంకటేష్, కొండయ్య, నరేంద్ర చారి,సిపిఐ నాయకులు నరసింహారెడ్డి, రమేష్, భాస్కర్ యూసుఫ్, రామ్ రెడ్డి, సుధాకర్, రామ చంద్ర రెడ్డి, నరేష్, ఇమామ్, చంద్రయ్య, నాగే చారి,రాజు, వంశీ, అహ్మద్,శ్రీనివాస్ చారి, మల్లయ్య, చంద్రయ్య తో పాటు కార్యకర్తలు వివిధ శాఖల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుబురు గుట్ట కార్యకర్త కృష్ణచారి పార్టీకి 800 రూపాయలు విరాళం ఇవ్వడం జరిగింది.

# సూపర్ మాక్స్ కంపెనీలో జరిగిన దొంగతనంపై న్యాయ విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలి

- కార్మికులకు న్యాయం చేయాలి - వామపక్ష కార్మిక సంఘాల డిమాండ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

వామపక్ష కార్మిక సంఘాల. సిఐటియు. ఏఐటియుసి. టియుసిఐ. సూపర్ మాక్స్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ సిఐటియు కార్యాలయంలో ఉదయం 11 గంటలకు రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వామపక్ష కార్మిక సంఘాల నాయకులు కీలుకాని లక్ష్మణ్. ఉమా మహేష్. ప్రవీణ్. ఐస్ రావు. ఈశ్వర్ రావు లక్ష్మారెడ్డి పాల్గొని మాట్లాడుతూ సూపర్ మాక్స్ కంపెనీలో జరిగిన దొంగతనంపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించి కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు. దాదాపు నాలుగు సంవత్సరాల నుండి కంపెనీలో ఉన్న కార్మిక సంఘాలు జేఏసీగా ఏర్పడి యాజమాన్యం నుండి రావలసిన. పెండింగ్ వేతనాలు. మరియు కార్మి కులకు ఎలాంటి సెటిల్మెంట్ చేయకుండా కంపెనీ మూసివేసి. కార్మికులను మోసం చేసిన యాజమాన్యం పై చర్య తీసుకుని కార్మికులకు రావలసిన బకాయిల చెల్లింపు కోసం ప్రభుత్వాన్ని కోర్టుల్ని ఆశ్రయించి కాలే కడుపులతో పోరాడుతూ ఒకపక్క వేతనాలు లేక ఇంకో పక్కన కోర్టు ఖర్చులకి డబ్బులు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతూ కంపెనీలో జరిగిన దొంగతనం పై సమగ్ర విచారణ జరపాలని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ కు వెళితే పోలీసు అధికారులు మీ దరఖాస్తు తీసుకోము దొంగతనంలో మీ ప్రమేయం కూడా ఉందేమో అని అనుమానంగా ఉందని మీ జేఏసీ నాయకుల ఫింగర్ ప్రింట్స్ కూడా కావాలని అడగడం ఎంతవరకు సమంజసమో పోలీస్ అధికారులు ఆలోచన చేయాలని కార్మికులకు ఎలాంటి సెటిల్మెంట్ చేయకుండా దొంగలాగా పారిపోయిన యాజమాన్యాన్ని వదిలేసి తమకు రావలసిన బకాయిల కోసం పోరాడుతున్న కార్మిక నాయకులని అనుమానించడం మంచి పద్ధతి కాదని. సూపర్ మాక్స్ కంపెనీ గత నాలుగు సంవత్సరాల నుండి మూతపడిన విషయం సంబంధిత పోలీసులకు తెలుసునని కంపెనీ ప్రధాన రహదారిపై ఉందని ముందు వెనకాల సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయని మిషనరీ తరలించే ఏ వాహనమైన ప్రధాన గేటు నుండే వెళ్లాలని ఐన కంపెనీలో 30 నుంచి 40 కోట్ల విలువ చేసే యంత్రాలను తరలించికెళ్లడం అంత ఆషామాసి కాదని ఇదంతా పక్కా ప్లాన్ ప్రకారం జరిగిందని దీని వెనకాల ఉన్న దొంగలను వెంటనే గుర్తించి. కార్మికులకు న్యాయం చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలకు పిలుపునిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈ దేవదానం జిల్లా కార్యదర్శి ఐ రాజశేఖర్ జిల్లా కమిటీ సభ్యులు పసుల అంజయ్య టియుసిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ప్రదీప్. టియుసిఐ నాయకులు సదానందం తిమ్మప్ప శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ కేలండర్ ఆవిష్కరణ





**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

సమాజ హితాన్ని లక్ష్యంగా చేసుకుని నిరంతరం సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల దగ్గరైన యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్ను వ్యవసాయం, మార్కెటింగ్, సహకారం , చేనేత , టెక్స్టైల్స్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ లు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజం కోసం నిస్వార్థంగా సేవలందిస్తూ సామాజిక సేవలో ఎల్లప్పుడూ ముందుండే ట్రస్ట్గా యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ నిలుస్తోందని ప్రశంసించారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ తుమ్మల నాగేశ్వరరావు, బండి రమేష్ , జగదీశ్వర్ గౌడ్ లని శాలు వాలతో సత్కరించి గౌరవించారు. అనం తరం యలమంచి ఉదయ్ కిరణ్ ని వారు శాలువా లతో సత్కరించారు. ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ, ట్రస్ట్ ద్వారా మియాపూర్ డివిజన్ పరిధిలో చేపట్టిన విస్తృత సేవా కార్యక్రమాలను గుర్తు చేశారు. వాటిలో వేసవి కాలంలో చలివేంద్రాల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, జియోమెట్రీ బాక్సుల పంపిణీ, వృద్ధాశ్రమాల్లో పండ్ల పంపిణీ, ఉచిత వైద్య పరీక్షలు, వైద్యుల సలహాలు, మందులతో కూడిన మెగా మెడికల్ హెల్త్ క్యాంపులు, అనాథాశ్రమాల్లో పోషకాహార భోజన పంపిణీ, దివ్యాంగ పిల్లలకు ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా వస్తువుల పంపిణీ, దివ్యాంగులకు ఆహారం పుస్తకాల పంపిణీ, యువతలో క్రీడలను ప్రోత్సహించేందుకు క్రీడా అవార్డుల ప్రదానం, వాలీబాల్ కిట్లు, క్యారమ్ బోర్డులు వంటి ఆట సామగ్రి పంపిణీ, పేదలకు ఉచిత మందుల పంపిణీ, పేద కుటుంబాలకు బెడ్షీట్ల పంపిణీ, ఉచిత కంటి పరీక్షా శిబిరాలు ,నిపుణుల సలహాలు, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు పాఠశాల ఫీజు సహాయం, సామాజిక అవగాహన మరియు సమాజ ఐక్యత కోసం క్యాలెండర్ పంపిణీ, మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతిభావంతమైన మహిళల సన్మానం, గ్రేస్ అనాథాశ్రమంలో అన్న దానం, జిహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులు, ఫ్రంట్లైన్ సిబ్బందికి ఆహార పంపిణీ, ప్రతి సంవత్సరం కొనసాగించే వేసవి చలివేంద్రాల కార్యక్రమం, వెనుకబడిన ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ వంటి అనేక సేవా కార్యక్రమాలు ఉన్నాయని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. సామాజిక సేవ రంగంలో ఆయన చేస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా యలమంచి ఉదయ్ కిరణ్ కి ఇప్పటికే పలు ప్రతిష్టాత్మక పురస్కారాలు లభించాయి. అందులో జి హెచ్ పి యు సంస్థ ద్వారా "సేవా రత్న జాతీయ అవార్డు ఉత్తమ సామాజిక సేవకు", సామాజిక సేవ రంగంలో గౌరవ డాక్టరేట్, ప్రెస్ వింగ్స్ క్లబ్ నుండి "బెస్ట్ అచీవ్మెంట్ అవార్డు", అలాగే విశ్వ ఆర్ట్స్, మన కళాక్షేత్రం ద్వారా ప్రదానం చేసిన "డా. ఏ.పీ.జే. అబ్దుల్ కలాం జాతీయ సేవా రత్న పురస్కారం" ముఖ్యమైనవిగా నిలుస్తున్నాయి. ఇవి ఆయన సేవా ప్రయాణానికి జాతీయ స్థాయిలో లభించిన గౌరవంగా పేర్కొన్నారు. సామాజిక కార్యక్రమాలతో పాటు పార్టీ కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొంటున్నందుకు యలమంచి ఉదయ్ కిరణ్ ని నాయకులు అభినందించారు. యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, టీమ్ శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అలాగే నాయకులు బొద్దు రవి, కలగర శ్రీనివాస్, ప్రసాద్, రత్నాకర్, బిక్కసాని నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు అలపాటి శివాజీ , కరివేద వెంకటేశ్వర రావు , శ్రీకాంత్, జి.వి. రావు ,మన్నేపల్లి సాంబశివరావు, రావిపాటి వెంకటేశ్వర రావు, కోటేశ్వర రావు, మిరియాల ప్రీతమ్, వేణు, కనిగంటి ప్రభాకర్ రావు , రాజు, వురిటి వెంకటరావు, కావూరి ప్రసాద్, సాయి తులసి, కృష్ణ పటేల్, రాంచందర్, ఇంద్రనాథ్, శరత్, రమేష్, అశోక్, నాని, కృష్ణ, వంశీ, వాసు, చలసాని భరత్, శ్రీలత, రత్నాచారి, గోపీ, రాజేష్, సాయి నిఖిల్, సతీష్, ప్రవీణ్, వినోద్, మహమ్మద్, వినయ్ తదితర యువ నాయకులు పాల్గొని తమ సమిష్టి కృషితో కార్యక్రమాన్ని ఘన విజయంగా నిలిపారు అని తెలిపారు.

# బిసి నాయకులు పిల్లి రామ రాజు యాదవ్ పై అగ్రవర్ణ నాయకులు దాడి చేయడం అమానుషం

## - టిఆర్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

నల్గొండ జిల్లా బిజెపి కార్యాలయం లో బిజెపి పార్టీ బిసి నాయకులు పిల్లి రామ రాజు యాదవ్ పై బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. సూర్యాపేట పట్టణం లోని పార్టీ కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిసి నాయకులు పిల్లి రామరాజు యాదవ్ కు వర్షిత్ రెడ్డి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పిల్లి రామ రాజు ఎదుగుదలను సహించలేకనే ఆయనపై అగ్రవర్ణ నాయకులు దాడికి పాల్పడినారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిసిలలో చైతన్యం వచ్చిందని, ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో జనరల్ స్థానలలో బిసిలు ఎస్సిలకు చెందిన నాయకులు పోటీ చేసి అగ్రవర్ణ నాయకులపై గెలుపొందారని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ తో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 42% రిజర్వేషన్ లు అమలు చేయకుండా బిసిలను మోసం చేసిందని అన్నారు. రాబోయే ఎన్నికలలో బిసి, ఎస్సి, ఎస్టిలు , మైనారిటిలు ఏకమై అగ్రవర్ణాల నాయకులను ఓడించాలని ఆయన అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎనభై ఏళ్ల నుండి రాష్ట్రం లో అగ్రవర్ణాల వారే పరిపాలన చేస్తున్నారని, రాబోయే ఎన్నికలలో అగ్రవర్ణ నాయకులను ఓడించి బి సి లు అధికారాన్ని చేపట్టాలని అన్నారు. బహుజన వర్గాల పై జరుగుతున్న కుట్రలకు వ్యతిరేకంగా బహుజన వర్గాల నాయకులు ఏకం



కావాలని, తెలంగాణ రాజ్యాధికార పార్టీ లో చేరాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికలలో అగ్రవర్ణాల నాయకులను ,పార్టీలను ఓడించే విధంగా టిఆర్ పి ఆధ్వర్యంలో వ్యూహ రచన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్పి మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, పట్టణ అధ్యక్షులు కుంభం నాగరాజు, మాజీ కౌన్సిలర్ అన్నేపర్తి రాజేష్,ఆత్మకూర్ (ఎస్) మండల పార్టీ అధ్యక్షుడు బొల్లె సైదులు, పెన్ పహాడ్ మండల అధ్యక్షుడు ఆవుల అంజయ్య, బోడపట్ల మధు, బాల్మీకి దీపం మాల, వర్రె కవిత, లింగాల సైదులు, ఆరాల రమేష్, సేవ్యా నాయక్, జానయ్య, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

## - తెలుగుపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల రమాదేవిరాములు

**దేవరకొండ నీలగిరి వార్త**

గ్రామా పరిశుభ్రత పారిశుద్ధ్యం తోపాటు మెరుగైన విద్యుత్తు దీపాలు ప్రతి ఇంటికి మంచినీరు తోపాటు విద్యా వైద్యం ఆరోగ్యం పై మొదటి ప్రాధాన్యతగా పనిచేస్తానని తెలుగువల్లి సర్పంచ్ రమాదేవి రాములు అన్నారు.తెలుగుపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా అని తెలుగుపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల రమాదేవిరాములు అన్నారు.శుక్రవారం దేవరకొండ మండలం తెలుగుపల్లి గ్రామంలో రోడ్డు పక్కన ఉన్న పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ రమాదేవి రాములు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వేచ్ఛ గ్రామ పంచాయతీ గా మారుస్తా అని తెలిపారు.గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

## - పాల్గొన్న బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం నిర్వహణ కమిటీ సభ్యులు, యాత్రిక బ్రాహ్మణ బంధువులు.





**నీలగిరి వార్త హుజూర్ నగర్**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ మఠంపల్లి మండలం మట్టపల్లి మహా క్షేత్రంలోని శ్రీ లక్ష్మీనృసింహ బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం ప్రాంగణంలో శుక్రవారం నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ అత్యంత వేడుకగా ఆవిష్కరించారు. తొలుత శ్రీ లక్ష్మీనృసింహ బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రంలో శ్రీ నృసింహస్వామి కోవెల అర్చకులు వేద పఠనం చేసిన అనంతరం ఆంగ్ల సంవత్సర క్యాలెండర్లకు సహృదయంతో సహకరించిన విరాళాల దాతలు నారపరాజు శ్రీనివాసరావు, తూమాటి శ్రీనివాసాచార్యులు,అద్దేపల్లి ఫణి భూషణ వంగాచార్యులు, చివలవారి పద్మనాభచార్యులు,కుమ్మరి కుంటల్లో బదరీ నారాయణ చార్యులు, పురోహితులు మార్తి మట్టపల్లి,నారపరాజు మట్టపల్లి నరసింహ రావు,గార్లపాటి వాసుదేవరావు, ఆర్.వి. కృష్ణప్రసాద్, నందూరు సాయి వేంకట కిరణ్ కుమార్, ద్రోణంరాజు సత్యనారాయణ,కస్తూరి శశికాంత్,వేంకట రమణ మూర్తి ,మార్తి నాగభూషణం,చీమలపాటి ఫణి శర్మ కరకమలములచే నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ను అత్యంత ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు 2026వ, సంవత్సరంలో ప్రజలకు ఎటువంటి ఈతి బాధలు లేకుండా సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలతో,ధాన్య రాశులతో,పశు సంపదతో తెలంగాణ రాష్ట్రం,యావత్ భారత దేశంలోని సకల మానవాళి ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలతో ఉండాలని, దేవదేవుడైన మట్టపల్లి మహా క్షేత్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి కృప సదా అందరికీ ఉండాలని మంగళా శాసనాలు చేశారు. అనంతరం శ్రీ లక్ష్మీనృసింహ బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం నిర్వహణ కమిటీ సభ్యులు క్యాలెండర్ల దాతలను, ఆలయ అర్చకులను,వేద పండితులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ నరసింహ బ్రాహ్మణ నిత్య అన్నదాన సత్రం కోశాధికారి బాచిమంచి చంద్రశేఖర్, రంగరాజు వాసుదేవరావు, పులిజాల శంకర్రావు,నారాయణం సుబ్బారావు, యాత్రికులు బ్రాహ్మణ బంధువులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

# ధైర్య సాహసాలు మరువలేనివి - దుర్గం అశోక్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో శుక్రవారం వీర్ బాల్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గురు నానక్ పుత్రులైన జురావర్ సింగ్ ఫతే సింగ్ బాలల ధైర్యసాహసాలను గుర్తు చేసుకుంటూ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ కొనియాడారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ చిన్న వయసు ఉన్న జురావర్ సింగ్ ఫతే సింగ్ లను బంధించిన మొగల్స్ వజీర్ ఖాన్ మతం మారాలని బెదిరించిన భయపడని చిన్నారులు వజీర్ ఖాన్ కు ఎదురు చెప్పడం జరిగిందని అన్నారు. ధన ఆశ చూపిన రాజ్యం ఇస్తానని ఆశ చూపిన జురావర్ సింగ్ ఫతే సింగ్ వినకపోవడంతో ఈ ఇద్దరు పిల్లలను సజీవ సమాధి చేయడం జరిగిందని అలాంటి వీర బాలల చరిత్ర మన పాఠ్యపుస్తకాలలో చేర్చకపోవడం శోచనీయం అని అన్నారు. ఈ పిల్లల జ్ఞాపకార్థం భారత ప్రధాని నరేంద్ర మోడీ వీరబాల దివస్ పేరున ధైర్య సాహసాలు ప్రదర్శించిన పిల్లలకి రాష్ట్రీయ పురస్కారం రాష్ట్రపతి చేతుల మీదుగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య శ్రీధర్, జయ రామరావు, శ్రీదేవి, రంగ శ్రీశైలం, గుండ రాజబాబు, తిరుమల, ముదాం మల్లేష్, పున్నం చంద్, మల్లేష్, మచ్చ కుర్తి కిషోర్, నాగుల రాజన్న తదితరులు పాల్గొన్నారు.



# "సమాజ సేవ- ఎన్.ఎస్.ఎస్. తోవ

## - "సేవాకార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి"

## - మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు"

## "గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ"

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**

**డిసెంబర్ 26**

మునగాల:మండలపరిధిలోని నరసింహపురం గ్రామంలోకె.ఆర్. ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల కోదాడలోని ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో మునగాల మండలం నరసింహాపురం గ్రామంలో శీతాకాలపు ప్రత్యేక శిబిరం శుక్రవారం కూడా కొనసాగింది. ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ, మునగాల మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈరోజులో భాగంగా గ్రామంలోని రోడ్డుకు ఇరువైపుల ఉన్న మురికి కాలువలలో పేరుకు పోయిన మట్టిని, చెత్తను తొలగించడం జరిగింది. అదేవిధంగా రోడ్డుకు అడ్డంగా ఉన్న కంపచెట్లను తొలగించడం జరిగింది. గ్రామం నడిబొడ్డులో ఉన్న కళ్యాణ మంటపం చుట్టూ శుభ్రపరచి నీటితో కడగడం జరిగింది. ఈ సందర్భంగా వాలంటీర్స్ ను ఉద్దేశించి గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ, పిడతల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఈకార్యక్రమాల ద్వారా విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు



పెంపొందుతాయని, విద్యార్థులకు సామాజిక సమస్యలపై అవగాహన పెరుగుతుందని, గ్రామాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా సమాజ నిర్మాణంలో క్రియాశీలక పాత్రను పోషించవచ్చని వారన్నారు. ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్ వెళ్లిన తర్వాత కూడా గ్రామస్తులు ఈ శుభ్రతను పాటించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రెడ్డెబోయిన ప్రశాంత్, వార్డు సభ్యులు పచ్చిపాల నరేష్,గ్రామ పెద్దలు గుండు లక్ష్మీనారాయణ,భారీ లక్ష్మయ్య, వీరబోయిన వినోద్, బొమ్మ వెంకన్న, రామ లింగయ్య, అల్లిచిన్న వెంకయ్య,విద్యార్థులు, గ్రామ యువకులు,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 10వ వార్డు మహిళలకు ముగ్గుల రంగులు పంపిణీ

**రామాయంపేట, డిసెంబర్ 26 నీలగిరి వార్తా ప్రతినిధి**

మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో సామాజిక సేవా కార్యక్రమాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. నూతన సంవత్సరం,సంక్రాంతి పండుగలను పురస్కరించుకుని మాజీ కౌన్సిలర్ చిలుక గంగాధర్ ఆధ్వర్యంలో 10వ వార్డు మహిళలకు ముగ్గుల రంగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లుగా 11వ వార్డులో కొనసాగిస్తున్న ఈ సంప్రదాయాన్ని, ఈ ఏడాది 10వ వార్డుకు కూడా విస్తరించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని, వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. వార్డులోని రహదారులను అద్దంలా తీర్చిదిద్దడంతో పాటు, ప్రజా భద్రత కోసం త్వరలోనే 12 సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తానని గంగాధర్ హామీ ఇచ్చారు. నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్లాడి వెంకటేష్‌తో పాటు స్థానిక నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. త్వరలోనే 11వ వార్డులో కూడా రంగుల పంపిణీ చేపడతామని ఆయన ప్రకటించారు.



# నట్టల నివారణకు గ్రామంలో టీకా పంపిణీ కార్యక్రమం

## - రైతులకు అవగాహన కల్పించిన పశువు వైద్యఅధికారులు

## - పశు సంపదే గ్రామఆర్థికానికి ఆధారం"- జగన్నాధపురం గ్రామసర్పంచ్ బొల్లం యమున లింగరాజు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**

**డిసెంబర్ 26**

మునగాల: మండలపరిధిలోని జగన్నాధపురంగ్రామంలో పశువులను నట్టల సమస్య నుంచి రక్షించేందుకు నట్టల నివారణ టీకా పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పశువుల వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, పశువుల వైద్య అధికారి మమత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా గ్రామంలోని ఆవులు, గేదెలు, మేకలు వంటి పశువులకు నట్టల నివారణ టీకాలు వేసి, రైతులకు అవసరమైన ఆరోగ్య సూచనలు అందించారు. నట్టల వల్ల పశువుల ఆరోగ్యం దెబ్బతిని పాల ఉత్పత్తి తగ్గడమే కాకుండా, వివిధ వ్యాధులు వచ్చే అవకాశముందని డాక్టర్ మమత తెలిపారు. కాబట్టి రైతులు నిర్లక్ష్యం చేయకుండా సమయానుసారం టీకాలు వేయించుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ బొల్లం యమున లింగరాజు, పాల్గొని మాట్లాడుతూ, పశుసంపద గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటిదని అన్నారు. పశువులు ఆరోగ్యంగా ఉంటేనే రైతులకు స్థిర ఆదాయం లభిస్తుందని, అందుకే ప్రభుత్వం చేపడుతున్న పశు ఆరోగ్య కార్యక్రమాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పశువుల పెంపకంలో పరిశుభ్రత, గడ్డి నిల్వలు, నీటి వసతి వంటి అంశాలపై కూడా రైతులకు అవగాహన కల్పించారు. నట్టలు,



ఈగలు వంటి పరాన్నజీవుల వల్ల కలిగే నష్టాల గురించి వివరించి, వాటిని నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు.ఈటీకా పంపిణీ కార్యక్రమానికి గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో హాజరై తమ పశువులకు టీకాలు వేయించుకున్నారు. అధికారులు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని రైతులు హర్షాతిరేకాలతో స్వాగతించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి పశు ఆరోగ్య కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని గ్రామస్తులు కోరారు.ఈకార్యక్రమంలో గోపాలమిత్ర గోపాలమిత్ర శ్రీనివాస్, ఎస్కే నాగుల్ మీరా, శ్రీనివాస్, వీరబోయిన సైదులు, బొల్లం పుల్లయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రజెండాకు నిండా నూరేండ్లు...! ప్రపంచ కార్మికులారా ఏకంకండి..!

## - సిపిఐ మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్

**బయ్యారం నీలగిరి వార్తా ప్రతినిధి డిసెంబర్ 26.**

సిపిఐ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బయ్యారం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి కలింగరెడ్డి జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్ మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26 నుండి 28 వరకు ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో జరిగిన మహాసభలో దాదాపు 500 మంది ప్రజా ప్రతినిధులు పాల్గొని భారత కమ్యూనిస్టు పార్టీని లాంఛనంగా స్థాపించారని అన్నారు. ఈ సభలో పార్టీ కేంద్ర కార్యాలయం ముంబైలో ఉండాలని నిర్ణయించి సింగార వేలు అధ్యక్షునిగా, ఆజాద్ సాహిని ఉపాధ్యక్షుడిగా, ఎస్వి. ఘాటే, జానకి ప్రసాద్, భాగారే హాట్ లను ప్రధాన కార్యదర్శులుగా ఎన్నుకున్నారు. బొంబాయి, కలకత్తా, కాన్పూర్, మద్రాస్, లాహోర్ లను ప్రొవిన్షియల్ కేంద్రాలుగా చేశారు. నాటినుండి నేటిదాకా వందేళ్ళ చరిత్రలో వేలాది ప్రజాపోరాటాల్లో తనదైన కీలకపాత్ర పోషిస్తున్న సిపిఐ పార్టీ లక్షలాదిమందికి తన పోరాట ఫలాలను అందించింది. భవిష్యత్తులోనూ అందిస్తుందని అన్నారు. శత వసంతాలు పూర్తి చేసుకున్న సిపిఐ పార్టీ ఎర్రజెండా, మానవ మనుగడ ఉన్నంతకాలం ఉన్నత ఆశయాలతో రెప..రెపలాడుతునే ఉండాలని.., పీడిత, బడుగు బలహీన వర్గాలకు.. అండగా బాధాతప్త హృదయాలకు భరోసానిచ్చే నీడలా సిపిఐ పార్టీ ఎగురవేసిన ఎర్రజెండా కలకాలం వర్ధిల్లాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగరబోయిన రాజు, నాదెండ్ల పద్మ, మందనపు రాజు, బోడ కాంతి, గుగులోత్ రవి, నంద, పద్మ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# తల్లి బిడ్డ క్షేమం అంబులెన్స్ లో సురక్షిత ప్రసవం

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 26 నీలగిరి వార్తా ప్రతినిధి**

తల్లి బిడ్డ క్షేమం అంబులెన్స్ లో సురక్షిత ప్రసవం శుక్రవారం 04:26గంటల సమయంలో లింగాల మండలం ఎర్ర పెంట గ్రామానికి చెందిన బల్మూరి విజయ (26) కి పురిటి నొప్పులు రావడంతో లింగాల అంబులెన్స్ వారు కేసు తీసుకొని వెళుతున్న మార్గంలో నాలుగవ కాన్పు పురిటి నొప్పులు అధికం కావడంతో డాక్టర్ కాశిరెడ్డి సూచనల మేరకు చెన్నంపల్లి సమీపంలో సాధారణ కాన్పు చేసి వారిని సిహెచ్సి లింగాల ప్రభుత్వ హాస్పిటల్లో అడ్మిట్ చేసాము తల్లి పండంటి ఆడ బిడ్డకు జన్మనివ్వడం జరిగింది సాధారణ కానుపు చేసినందుకు గాను వారి తల్లిదండ్రుల అంబులెన్స్ సిబ్బందికి కృతజ్ఞతలు వారి సంతోషాన్ని వ్యక్తపరచడం జరిగింది అంబులెన్స్ సిబ్బంది టెక్నీషియన్ టి లక్ష్మణ్ పైలట్ ఖాజా లింగాల అంబులెన్స్ సిబ్బందికి పీఎం జాన్ సాయద్ ఈఎంఈ శ్రీనివాస్ అభినందనలు తెలియజేశారు



# గ్రామ అభివృద్ధికై దూసుకుపోతున్న స్థానిక సర్పంచ్ అంతటి భగవంతు

**నీలగిరి వార్తా ప్రతినిధి మోత్కూరు మండలం డిసెంబర్ 26**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల పరిధిలోని పాలడుగు గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి సర్పంచిగా గెలిచిన తొలి రోజు నుండే గ్రామ అభివృద్ధి దిశలో దూసుకుపోతున్న అంతటి భగవంతు గ్రామంలో ఉన్న ప్రతి సమస్య నా సమస్యగా భావిస్తూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా గ్రామంలో ఉన్న సమస్యలు సిసి రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు, రేషన్ కార్డులు, పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకాన్ని గ్రామ ప్రజలకు అందే విధంగా చూస్తానని అన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి వార్డు తిరుగుతూ, వార్డులో ఉన్న సమస్యలన్నిటిని తెలుసుకొని పరిశుభ్రత చేస్తున్నాడు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు గ్రామ సిబ్బంది గ్రామ ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మాదిగల గెలుపును జీర్ణించుకోలేని మాలమహానాడు నాయకులు చెన్నయ్య

**- తెలంగాణ ఎమ్మార్పీఎస్ దక్షణాది జిల్లాల అధ్యక్షులు చింత బాబుమాదిగ- సిపిఎం నాయకులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టడం సరైనది కాదు- సిపిఎం పార్టీ జిల్లాకమిటీసభ్యులు బచ్చలకూరి స్వరాజ్యం**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 26**

మునగాల: సిపిఎం పార్టీ నాయకుల పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం సరైనది కాదని సిపిఎం పార్టీ జిల్లాకమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, ఖండించారు. శుక్రవారం నారాయణ గూడెంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం పార్టీజిల్లా కమిటీసభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, ఎమ్మార్పీఎస్ దక్షిణ జిల్లాల అధ్యక్షులు చింత బాబు మాదిగ మాట్లాడుతూ, ఈనెల 14న జరిగిన స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ బలపరిచిన అభ్యర్థి కాంపాటి వెంక టేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్య ర్థిపైన గెలుపొందినారు. కొమ్ము మధు బాబు సిపిఎం పార్టీ బలపరిచిన అభ్యర్థిగా 5వ వార్డు గెలుపొందినారు. ఇది జీర్ణించుకోవాలని బిఆర్ఎస్ పార్టీ చెందిన కుల ప్రస్తావన తో కొమ్ము మధు బాబు పై అసభ్యకరమైన బూతులు తిట్టుచు నీవు మాల కులం వాడివి మాదిగ కులం తరపున పోటీ చేసి మన కులం తరుపున సర్పంచి అభ్యర్థిని ఓడిస్తావని దాడి చేసినారు. ఇట్టి విషయంపై సిపిఎం పార్టీ తరపున గెలిచిన కాంపాటి వెంకటేశ్వర్లు మరి కొంతమంది సిపిఎం పార్టీ నాయ కులు మధుబాబుని పలకరించుటకు 15 తారీకు ఉదయం ఇంటికి పోగా అక్కడ ఉన్న బీఆర్ఎస్ పార్టీ చెందిన కొంతమంది నాయకులు ఓటమిని జీర్ణించుకోలేని వాళ్లు సిపిఎం పార్టీ నాయకుల పైన దాడి చేసినారు ఇట్టి విషయంపై మునగాల పోలీస్ స్టేషన్ పరిధిలో దాడి చేసిన బిఆర్ఎస్ పార్టీ వారి పైన ఫిర్యాదు చేసినారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు తమ తప్పును కప్పిపుచ్చుకొనుటకు సిపిఎం పార్టీ నాయకుల పైన తప్పుడు పద్ధతుల్లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును బనాయించి అక్రమ పద్ధతిలో కేసు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో నారాయణ గూడెం గ్రామ సర్పంచ్ కాంపాటి వెంకటేశ్వర్లు, సురేష్, లింగయ్య, మధుబాబు, కొచ్చర్ల శ్రీను, ఎమ్మార్పీఎస్ నాయకులు అబ్రహం మాదిగ, నాగరాజు, మాదిగ, రోశయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.



# న్యాయం జరిగేంతవరకు రాజేష్ కుటుంబానికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ అండగా ఉంటుంది

**- రాజేష్ మృతిపై సమగ్ర విచారణకు ఆదేశం: ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 26**

మునగాల:?పోలీసుల కస్టడీలో మృతి చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ కుటుంబాన్ని గురువారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పరామర్శించారు. రాజేష్ మృతికి దారితీసిన పరిస్థితులను ఆయన తల్లి లలితమ్మను అడిగి తెలుసుకున్నారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆమెను ఓదార్చుతూ, న్యాయం జరిగే వరకు కమిషన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.?అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఈ ఘటనపై వారం రోజుల్లోగా సమగ్ర విచారణ జరిపి నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆదేశించినట్లు తెలిపారు. బాధ్యులైన పోలీసు అధికారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే సీఐని సస్పెండ్ చేశారని, మిగిలిన వారిపై కూడా విచారణ జరిపిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి రూ. 4,12,000 చెక్కును బాధిత కుటుంబానికి నేడు అందజేయడం జరిగిందని మిగిలిన మొత్తాన్ని త్వరలోనే అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, నివసించేందుకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. 70 సంవత్సరాల తర్వాత కూడా ఎస్సీ ఎస్టీలపై దాడులు జరగడం అమానుషం అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు రాజేష్ మృతికి కారణమైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రాన్ని అందించారు. ఈ పర్యటనలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు శంకర్ జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి, డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, ఆర్డీవో సూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ అలీ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, వడ్డేపల్లి కోటేష్, కర్ల సుందర్ బాబు, గంధం పాండు, చీమ శ్రీనివాసరావు, గుండెపంగు రమేష్, ఎంఎస్పి జాతి నాయకులు వంగూరి ఆనందరావు, ఏపూరి సత్యరాజు, బచ్చలకూరి ప్రసాద్, చింతిరాల బాల చంద్రుడు, కుడుముల శ్రీను, మల్లెపంగు సూరి, గుడిపాటి కనకయ్య సిద్దెల శ్రీను, పాతకోట్ల నాగరాజు, కొత్తపల్లి అంజయ్య, లంజపల్లి శ్రీను, సోమపంగు అశోక్, మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.





# ప్రేయర్ మౌంట్ బస్తిస్ట్ చర్చ్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## ముఖ్య అతిథి ఇబ్రహీంపట్నం ఏసిపి కెపిపి రాజు

**ఇబ్రహీంపట్నం, 26 డిసెంబర్ నీలగిరి వార్తా ప్రతినిధి**

రంగారెడ్డి జిల్లా, క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం ప్రేయర్ మౌంట్ బాప్టిస్ట్ చర్చ్ డి సి ఐ మంగళపల్లి లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు క్రిస్టమస్ పండుగ లో దైవజనులు పాస్టర్ సామ్యూల్ పిన్ని దేవుని ప్రేమ గురించి ఆయన మానవాళికై ఈ లోకంలోకి మనుజుడిగా వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని దైవ వర్తమానమును తెలియజేశారు అలాగే లోకంలోని సకల జీవులు మనవాలి అందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రభువుని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం ఎసిపి రాజు , ఎస్ఐ నాగరాజు, ఎస్సై సాయి తేజ, పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అధికార కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసి శ్రీ భూపతిగల్ల మహిపాల్ ఏదుల పాండురంగారెడ్డి , పండాల శంకర్ శ్రీనివాస్ చారి పాల్గొని విశ్వాసులందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘ సభ్యులు ప్రభాకర్ రవి కోర్సు విజయ శేఖర్ బాబు రవి ఇంకా సంఘ సభ్యులు పాల్గొని దేవుని ఆరాధించడం జరిగింది.




# శ్రీ త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామి కి ఘన స్వాగతం

**చండూర్ డిసెంబర్ 26 నీలగిరి వార్తా ప్రతినిధి**

నల్లగొండ జిల్లా చండూరు మున్సిపల్ కేంద్రంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయానికి ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా శుక్రవారం భాష్యకార సిద్ధాంత పీఠాధిపతులు అనంత భూషిత శ్రీ త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కందాల కృష్ణమాచార్యులు, శ్రీనివాసాచార్యులు, చక్రాచార్యులు, శ్రీమన్నారాయణ చార్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. చండూరు శ్రీ వెంకటేశ్వర స్వామి భజన బృందం, శ్రీ ఆంజనేయ స్వామి భజన బృందం శ్రీరామ నామ సంకీర్తనలతో మేళతాళాలతో ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భద్రాచల శ్రీ రామాలయంలోని మూలవిరాట్ మాదిరిగానే చండూరు శ్రీ సీతా రామచంద్రస్వామి మూలవిరాట్‌కు ఒకే విధంగా పోలింగ్ ఉండడం అంత గొప్ప విశేషం అని, 300 సంవత్సరాల చరిత్ర కలిగిన సీతారామస్వామిని సందర్శించడం నా అదృష్టంగా భావిస్తున్నానని, భక్తులకు భగవద్గీత లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చండూరు పుర ప్రముఖులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అరుదైన రికార్డ్: నిన్న 'చైర్మన్'.. నేడు 'సర్పంచ్'!!!

**- 20 ఏళ్ల క్రితం అన్న.. 20 ఏళ్ల తర్వాత తమ్ముడు: వెల్లుట్ల రాజకీయంలో పటేల్ సాయిలు సరికొత్త చరిత్ర!ఒకే ఒక్క రోజు తేడాతో రెండు కీలక పదవులు.. అరుదైన వారసత్వాన్ని అందిపుచ్చుకున్న తమ్ముడు.**

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి:**

వెల్లుట్ల రాజకీయ చరిత్రలో ఒక అద్భుతమైన ఘట్టం ఆవిష్కృతమైంది. పటేల్ సాయిలు రాజకీయ ప్రస్థానం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కేవలం పదవుల మార్పు మాత్రమే కాదు, కాలం మళ్ళీ సరిగ్గా 20 ఏళ్ల నాటి చరిత్రను పునరావృతం చేస్తూ ఒక అరుదైన ఘనతను ఆయన ఖాతాలో వేసింది.

**నిన్న 'చైర్మన్'.. నేడు 'సర్పంచ్'వెల్లుట్ల**

- అజాం బాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) అధ్యక్షుడిగా ఐదు సంవత్సరాల పాటు విజయవంతంగా సేవలు అందించిన పటేల్ సాయిలు, తన పదవీ కాలం ముగిసిన సరిగ్గా మరుసటి రోజే గ్రామ సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టారు. ఒకే ఒక్క రోజు వ్యవధిలో రెండు ప్రతిష్టాత్మక పదవులను నిర్వహించడం ఒక ఎత్తు అయితే, ఇందులో దాగి ఉన్న మరో అద్భుతమైన సెంటిమెంట్ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.

**20 ఏళ్ల చరిత్ర పునరావృతం!**

ఈ రాజకీయంలో అత్యంత హైలైట్ ఏంటంటే.. సరిగ్గా 20 ఏళ్ల క్రితం పటేల్ సాయిలు అన్న ఇదే వెల్లుట్ల గ్రామానికి సర్పంచ్‌గా సేవలు అందించారు. మళ్ళీ సరిగ్గా రెండు దశాబ్దాల (20 ఏళ్లు) తర్వాత అదే సామాజిక వర్గానికి చెందిన తమ్ముడు సాయిలు అదే సర్పంచ్ పీఠాన్ని అధిరోహించడం విశేషం.అన్న వేసిన అభివృద్ధి బాటలో, 20 ఏళ్ల తర్వాత తమ్ముడు గ్రామ ప్రథమ పౌరుడిగా రావడం ఒక అరుదైన యాదృచ్ఛికం. ఒకే కుటుంబం నుండి, అదే సామాజిక వర్గం నుండి రెండు దశాబ్దాల తర్వాత మళ్ళీ గ్రామాన్ని నడిపించే అవకాశం రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**అభినందనల వెల్లువ**

సహకార సంస్థ చైర్మన్‌గా రైతులకు చేరువైన పటేల్ సాయిలు, ఇప్పుడు అన్న వారసత్వాన్ని కొనసాగిస్తూ సర్పంచ్‌గా



గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతారని స్థానికులు నమ్ముతున్నారు. ఈ అరుదైన రికార్డు సృష్టించిన సాయిలుని ఎల్లారెడ్డి మండల నాయకులు, వెల్లుట్ల గ్రామస్తులు ఘనంగా అభినందిస్తున్నారు.

# సోమనపల్లి ఉప సర్పంచ్ ఏర్రోజు సత్యనారాయణకు ఘన సన్మానం





**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 26 :**

అంతర్గాం మండలం సోమనపల్లి గ్రామ ఉప సర్పంచ్ ఏర్రోజు సత్యనారాయణను రామగుండం ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్ గోపతి మల్లేశం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, సోమనపల్లి గ్రామంలో వార్డు మెంబర్‌గా గెలుపొంది, ఉప సర్పంచ్‌గా ఎన్నికైన ఏర్రోజు సత్యనారాయణ సీనియర్ ఎల్ఐసీ ఏజెంట్‌గా, డీఎం క్లబ్ మెంబర్‌గా గత 26 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నారని తెలిపారు.ఈ కాలంలో వందలాది కుటుంబాలకు జీవిత బీమా పాలసీలు చేయించి, వారి ఆపత్కాల సమయంలో ఇన్సూరెన్స్ క్లైములు సకాలంలో అందేలా చేయడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. అంతేకాకుండా గ్రామ స్థాయిలో ప్రజలకు ఉపయోగపడే ప్రతి కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తూ, సామాజిక సేవలో ముందుంటున్నారని ప్రశంసించారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు సామాజిక బాధ్యతతో పనిచేయాలని, ముఖ్యంగా ఆరోగ్యం, శుభ్రత, సేవా కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఉప సర్పంచ్ ఏర్రోజు సత్యనారాయణ సేవలు అభినందనీయమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరింత మెరుగైన కార్యక్రమాలు చేపట్టి, మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రామగుండం ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్ గోపతి మల్లేశం, డెవలప్మెంట్ ఆఫీసర్ రమణా రెడ్డి, జీవిత బీమా ఏజెంట్ల సంఘం నాయకులు జనగామ సదయ్య, చింతల శ్రీనివాస్, పోలే రాజు, కాశెట్టి శివ, బోర్ల దామోదర్, సిర్ర సంజీవ్, శేనం రాజయ్య, డాక్టర్ సత్యనారాయణ, రవికృష్ణ, రమేష్, కొల్లూరి మహేష్, ఆఫీస్ సిబ్బంది, బట్టరి ఆంజనేయులు, బైరి శ్రీనివాస్‌తో పాటు అధిక సంఖ్యలో ఏజెంట్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారక్క జాతరకు ఏర్పాట్లు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మందమర్రి ఏరియా సింగరేణి అధ్వర్యంలో జనవరిలో జరగనున్న సమ్మక్క సారక్క జాతర ఏర్పాట్లు పై జీఎం రాధాకృష్ణ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జీఎం రాధాకృష్ణ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్కే 1 గని పాలవాగు వద్ద జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే సమ్మక్క సారక్క జాతరను వైభవంగా నిర్వహించాలని గుర్తింపు సంఘం నాయకులు, అధికారులు కృషి చేయాలని జీ.ఎం రాధాక్రిష్ణ పేర్కొన్నారు. జాతర వద్ద చేయాల్సిన పనులు, మరమత్తులు, తాత్కాలిక మరుగుదొడ్లు, మంచి నీటి వసతులతో పాటు, విద్యుత్ దీపాలు, అలంకరణ పై దృష్టి పెట్టాలన్నారు. భక్తులు వెళ్లేందుకు వీలుగా తాత్కాలిక రోడ్లను కూడ ఏర్పాటు చేయాలని, మేడారం జాతరను తలపించే విధంగా ఏర్పాట్లు ఉండాలని జీఎం రాధాకృష్ణ తెలిపారు. యూనియన్ ప్రతినిధులు కూడా తమ యొక్క సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టీ.యూ.సీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భూ శంకరయ్య, కే.కే ఓ.సీ



ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, డీ.జీ.ఎం ఈ అండ్ ఎం వర్క్ షాప్ దూప్ సింగ్, ఇన్చార్జి పర్సనల్ మేనేజర్ ఎం.డి ఆసిఫ్, సివిల్ ఎస్ ఇ శ్రీధర్, ఏరియా సర్వే ఆఫీసర్ దేశాయ్, ఏ.ఐ.టి.యు.సి బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, ఆర్.కే.పి బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, వైస్ ప్రెసిడెంట్ సుదర్శన్, జీఎం స్ట్రక్చర్ కమిటీ మీటింగ్ మెంబర్ సి.వి రమణ పాల్గొన్నారు.

# వీరుడు ఉద్ధం సింగ్ జయంతి

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మందమర్రి పట్టణంలోని మాజీ ఆర్మీ జవాన్, ప్రస్తుత ఎస్ అండ్ పిసి ఉద్యోగి రాజేష్ ఫీహ్వాల్ - రాణి ఫీహ్వాల్ దంపతులు ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు ఉద్ధంసింగ్ జయంతి నిర్వహించారు. రాజేష్ గృహంలో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న సింగరేణి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పురుషోత్తం, జీవన్ హాజరై మాట్లాడుతూ ఉద్ధం సింగ్ జననం (షేర్ సింగ్) డిసెంబర్ 26, 1899 పంజాబ్ లోని సునమ్ గ్రామంలో జన్మించారని అన్నారు. జలియన్ వాలాబాగ్ మారణ హోమానికి ప్రతీకారంగా లండన్ లో మైఖేల్ ఓ డైయర్ ను హత్య చేసి అమరుడైన యోధుడు అని అన్నారు. బాల్యంలో తల్లిదండ్రులను కోల్పోయి అమృత సర్ లోని అనాథాశ్రమంలో పెరిగిన ఉద్ధం సింగ్ 1919 నాటి ఊచ కోతకు సాక్షిగా నిలిచి, 21 సంవత్సరాల తర్వాత ప్రతి కారం తీర్చుకోవడం జరిగిందని అన్నారు. విదేశాల్లో ఉన్న భారతీయులను ఏకంచేసి వలస పాలలను కూల్చి వేయడానికి గదర్ పార్టీలో చేరడం, విచారణలో తన పేరును రామ్ మహమ్మద్ సింగ్ ఆజాద్ గా మార్చుకోవడం జరిగిందని అన్నారు. జలియన్ వాలాబాగ్ మారణ హోమానికి ప్రతీకారంగా మైఖేల్ ఓ డైయర్ ను లండనలో కాల్చి చంపడంతో ఆంగ్ల ప్రభుత్వం ఉరి తీసిందని, ఉదమ్ సింగ్ ధైర్యం, దేశభక్తికి ప్రతీకగా నిలిచారని అన్నారు. ఆయన త్యాగాన్ని గౌరవిస్తూ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఆయన పేరు మీద ఉద్ధంసింగ్ నగర్ అనే జిల్లాను ఏర్పాటు



చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ. తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**



మందమర్రి పట్టణంలోని పానుగంటి లక్ష్మణ్ కుమారుడు తనీష్ జన్మదిన వేడుకల్లో కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. పాలచెట్టు ప్రాంతంలో లక్ష్మణ్ స్రవంతి నివాసంలో గురువారం రాత్రి జరిగిన వేడుకలకు మంత్రి హాజరైయ్యారు. తనీష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మంచిగా చదువుకోవాలని గొప్ప లక్ష్యం పెట్టుకోవాలని కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకోవాలని మంత్రి వివేక్ ఆశీర్వదించారు. అనంతరం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లక్ష్మణ్ మిత్రులు, బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎవరికి ఎలాంటి సమచారం లేకుండా మంత్రి వివేక్ హఠాత్తుగా మందమర్రికి రావడంతో అత్యధికులు షాక్ అయ్యారు. లక్ష్మణ్ మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ నాయకుడు, పారిశ్రామిక విప్లవ విధాత మంత్రి వివేక్ వెంకటస్వామి తన ఇంటికి రావడం ఎంతో సంతోషంగా ఉందని నిరాడంబరానికి నిదర్శనం మంత్రి వివేక్ వెంకటస్వామి అని అన్నారు..

# మంత్రుల దృష్టికి గిరిజనుల గోడు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

శుక్రవారం అదిలాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన కోల్ అండ్ మైనింగ్ శాఖ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, అదిలాబాద్ ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావులను కలిసిన తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోడం గణేష్ మాట్లాడుతూ కొమరం భీమ్ కాలనీ ఆదివాసీలను కించపరుస్తూ కులం పేరుతో దూషిస్తూ చంపి వేస్తామని రాత్రి సమయంలో కాలనీకి వచ్చి బెదిరిస్తున్న వ్యక్తుల పై 302, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి ఆదివాసీలను రక్షిస్తూ ప్రభుత్వ భూములను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారాలు వ్యక్తులు కొమరం భీం కాలనీ చుట్టు పక్కల ఉన్న నిరుపేద గిరిజనులను భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు మంత్రికి తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కబ్జాకు గురైన ప్రభుత్వ భూముల పై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ చేపట్టాలని ప్రభుత్వ భూములను రక్షించి కొమరం భీమ్ కాలనీ ఆదివాసులు నివసిస్తున్న ఇంటి స్థలాలకు పట్టాలు, తాగునీరు, విద్యుత్, విద్య, వైద్య, రోడ్డు సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గోడం గణేష్ వెంట వెట్టి మనోజ్, గోడం రేణుక, ఉయిక ఇందిర, సలాం వరుణ్, గెడం విష్ణు, మర్సకోల అశోక్, కుమ్ర గోవిందరావు పాల్గొన్నారు..



# కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన రుద్రవరం ఉప సర్పంచ్

**- బిఆర్ఎస్ పార్టీలోకి నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ**
**- లక్ష్మీనరసింహారావు ఆద్వర్యంలో**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామ ఉపసర్పంచ్ బెజగం మహేష్ 10 వ వార్డు సభ్యుడు బాణాల రాజులులి శుక్రవారం కాంగ్రెస్ పార్టీనీ వీడి బిఆర్ఎస్ పార్టీలోకి నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు చేతుల మీదుగా బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన రుద్రవరం ఉప సర్పంచ్ బెజగం మహేష్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, అభివృద్ధి కేవలం కేసీఆర్ తోనే సాధ్యమని, అలాగే వేములవాడ నియోజకవర్గం అభివృద్ధి చల్మెడ గారితోనే జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి, వార్డు సభ్యులు అలిపిరి సురేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు హరికృష్ణ, సీనియర్ నాయకులు కట్ట తిరుపతి గౌడ్ తదితరులు ఉన్నారు.







# సి.ఐ.టి.యు పై మండిపాటు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**



మందమర్రి సి.ఐ.టి.యు నాయకులు హెచ్.ఎం.ఎస్ నాయకుడి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని హెచ్.ఎం.ఎస్ మందమర్రి ఏరియా ఉపాధ్యక్షుడు బిడ్డల విజయకుమార్ ప్రకటన ద్వారా పేర్కొన్నారు. సి.ఐ.టి.యు నాయకులు స్థాయి మరిచి అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్నారని రాజిరెడ్డి, మంద నరసింహ రావులు తెరచాటు ఉండి చేతకాక మాట్లాడిస్తున్నారు అని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం కోసం 1200 వందల మంది ప్రాణాలు అర్పిస్తే సింగరేణి కార్మికుల మనోభావాలకు వ్యతిరేకంగా మీ పార్టీలు వ్యవహరించాయి అన్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల కోసం సాధించిన హక్కులు ఏమిటో జవాబు చెప్పాలని అన్నారు. సింగరేణిలో కొత్త గనులు రాకపోవడం, కార్మికుల సంఖ్య తగ్గడం, అకారణంగా కార్మికుల డిస్మిస్ లు జరుగుతున్న మాట మాట్లాడకపోవడం ఏమిటి అని ప్రశ్నించారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న

## - జూకంటి వెంకట్ రెడ్డి.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

తాడ్వాయి మండలంలోని బ్రహ్మాజీవాడి గ్రామంలో ఎల్లారెడ్డి టైగర్ మదన్మోహన్ రావు ఆదేశాల మేరకు సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయనిధి) చెక్కుల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూకంటి వెంకటరెడ్డి , అధికార ప్రతినిధి షౌకత్ అలీ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అఖిల్ రావు,సంజీవ్, రంజీత్ రెడ్డి, సుధాకర్ రావు, బ్రహ్మాజీ వాడి గ్రామ అధ్యక్షులు రాజేందర్ రావు, గ్రామ సర్పంచ్ డాకురి అంజనీబాయి-రఘుపతిరావు మరియు బాల్వంత్ రావు, గడ్డం రాజు, రమేష్ రావు, అశోక్ రావు, మైసయ్య, రాజు, స్వామి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఐక్యతను దెబ్బతీసే కుట్ర

## - వీహెచ్?పీ?, బజరంగదళ్?

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

పాకిస్థాన్?తో విడిపోయిన బంగ్లాదేశ్ మళ్లీ ఆ దేశంతో చేయి కలిపి భారతదేశంలో ఐక్యతను దెబ్బతీసే కుట్ర చేస్తోందని వీహెచ్?పీ, బజరంగ్?దళ్? నాయకులు ఆరోపించారు. బంగ్లాదేశ్?లో ? హిందువులపై జరుగుతున్న మారణహోమాన్ని నిరసిస్తూ పైరెండు సంస్థల ఆధ్వర్యంలో మంగళవారం నిజాంసాగర్ చౌరస్తాలో బంగ్లాదేశ్ గుండాల దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా వీహెచ్?పీ, బజరంగ్?దళ్? సంస్థల ప్రతినిధులు బంగ్లాదేశ్?కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. భారతదేశం వేసిన భిక్షతో బంగ్లాదేశ్ ఏర్పడిందన్నారు. అలాంటి దేశం పాకిస్థాన్?తో చేతులు కలిపి హిందువులపై మారణహోమం సృష్టిస్తోందన్నారు. ఇలాంటి ఘటనలను బంగ్లాదేశ్ తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలపై భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఇరు సంస్థల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు జాబ్ సెక్యూరిటీతో యూజీసీ పే స్కేల్స్ అమలు చేయాలని

## - ఎమ్మెల్యే విప్ ఆది శ్రీనివాస్ కు వినతి

**నీలగిరి జిల్లా వేములవాడ ప్రతినిధి**

తెలంగాణ యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు జాబ్ సెక్యూరిటీతో పాటు యూజీసీ పే స్కేల్స్ అమలు చేయాలని కోరుతూ గత ఏప్రిల్ 2025లో నిర్వహించిన ధర్నాకు రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి ఒక నెలలో సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఎనిమిది నెలలు గడిచినా విద్యాశాఖ అధికారుల నుంచి ఎలాంటి చర్యలు లేకపోవడంతో మరోసారి ప్రభుత్వ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కలిసి ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రానా మరియు ముఖ్యమంత్రికి తమ సమస్యను వివరించి తక్షణ పరిష్కారం చూపించాలని కోరారు. ఈ వినతికి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లి న్యాయం చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూహెచ్ యూసీఈఆర్‌కు చెందిన డి. భాస్కర్ బి. రంజిత్ కుమార్, బి. నర్సయ్య, ఎస్. కుమార స్వామి, జి. శ్రావణ్ కుమార్ కె.తిరుపతి తదితరులు పాల్గొన్నారు.





# అభివృద్ధి పథంలో మల్లాయిపల్లి.. ఆరోగ్య బాటలో మూగజీవాలు

- సర్పంచ్ ఎరాపులా లక్ష్మి మైసయ్య సారథ్యంలో 'నట్టల'పై సమరం!
- మూగజీవాల కళ్లలో ఆనందం.. రైతన్న గుండెల్లో ధైర్యం: ఇదే మా మల్లాయిపల్లి లక్ష్యం! పెట్టుబడి తక్కువ - లాభం ఎక్కువ:నట్టల నివారణతోనే రైతుకు ఆర్థిక భరోసా!

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి:**

గ్రామ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా అడుగులు వేస్తున్న మల్లాయిపల్లి పంచాయతీ, తాజాగా మూగజీవాల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించింది. వ్యవసాయానికి వెన్నెముకగా నిలుస్తున్న పశుపోషకులకు అండగా నిలుస్తూ, శుక్రవారం గ్రామంలో "నట్టల నివారణ మందుల పంపిణీ" కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా నిర్వహించారు. సర్పంచ్ స్వయంగా రంగంలోకి దిగి.. గ్రామ సర్పంచ్ ఎరాపులా లక్ష్మి మైసయ్య గారు స్వయంగా రంగంలోకి దిగి, గొర్రెలు మరియు మేకలకు నట్టల నివారణ మందులను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "గ్రామ అభివృద్ధి అంటే కేవలం సిమెంట్ రోడ్లు మాత్రమే కాదు, ప్రతి రైతు ఆర్థికంగా ఎదగడం కూడా. నట్టల నివారణ మందుల వల్ల జీవాలు ఆరోగ్యంగా పెరిగి, రైతులకు ఆశించిన లాభాలు వస్తాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి రైతు అందిపుచ్చుకోవాలి" అని పిలుపునిచ్చారు. ఆర్థిక నష్టానికి అడ్డుకట్ట పశుసంవర్ధక శాఖ అధికారులు మాట్లాడుతూ, అంతర్గత పరాన్నజీవుల (నట్టల) వల్ల జీవాలు నీరసించి, మరణించే ప్రమాదం ఉందని, తద్వారా రైతులు తీవ్రంగా నష్టపోతారని



వివరించారు. ఈ ఉచిత మందుల పంపిణీ ద్వారా ఆ నష్టాన్ని నివారించవచ్చని తెలిపారు.

**కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు**

మల్లాయిపల్లి అభివృద్ధిలో భాగస్వాములవుతూ ఈ కార్యక్రమంలో:
- ఉపసర్పంచ్: పైతర రాజు
- వార్డు సభ్యులు: అంజయ్య
- పశుసంవర్ధక శాఖ అధికారులు మరియు గ్రామ రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ముగింపు: సర్పంచ్ చూపిస్తున్న ఈ ప్రత్యేక చొరవపై గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. "మా సర్పంచ్ గారు మూగజీవాల ఆరోగ్యంపై కూడా ఇంత శ్రద్ధ చూపడం అభినందనీయం" అని రైతులు కొనియాడారు.

# తెలివి చురుకుదనంతోనే గ్రామ స్వరాజ్యం: డా. బట్టు విఠల్ ముదిరాజ్

## - ఎల్లారెడ్డిలో ఘనంగా ముదిరాజ్ సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి**

ఎల్లారెడ్డి పట్టణంలోని ముదిరాజ్ సంఘ భవనంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు ప్యాలల రాములు ఆధ్వర్యంలో మండల పరిధిలో నూతనంగా ఎన్నికైన ముదిరాజ్ సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రానున్న డిసెంబర్ 30న (మంగళవారం) హైదరాబాద్ రవీంద్ర భారతి వేదికగా నిర్వహించనున్న ముదిరాజ్ సర్పంచుల సన్మాన సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను ముఖ్య అతిథిగా హాజరైన ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ ఆవిష్కరించారు. అనంతరం మండల పరిధిలో నూతనంగా ఎన్నికైన ముదిరాజ్ సర్పంచులకు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముదిరాజ్ వర్గాన్ని బీసీ నుంచి బీసీలోకి మార్చడమే ప్రధాన లక్ష్యంగా ఈ సన్మాన సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ముదిరాజ్ వర్గానికి చెందిన ప్రతి సర్పంచ్, నాయకుడు, బంధువు ఈ సభకు తప్పనిసరిగా హాజరై జాతి ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు.

**గ్రామాభివృద్ధి నుంచే తెలంగాణ అభివృద్ధి:**

సర్పంచులు తెలివిగా, చురుకుగా వ్యవహరించినప్పుడే గ్రామాలు సమగ్రంగా అభివృద్ధి చెందుతాయని డాక్టర్ బట్టు విఠల్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామాల పునర్నిర్మాణంలో సర్పంచుల పాత్ర మరింత కీలకంగా మారిందని, గ్రామ స్వరాజ్యం సాకారమయ్యే బాధ్యత కొత్తగా ఎన్నికైన సర్పంచుల భుజస్కంధాలపై ఉందన్నారు. అధికారాలతో పాటు సంకల్పబలం, నాయకత్వం ఉంటేనే ప్రజలను ఐక్యం చేసి ముందుకు నడిపించగలమన్నారు.

**పార్టీ భేదాలు పక్కనబెట్టి గ్రామాభివృద్ధే లక్ష్యం:**

అధికార, ప్రతిపక్ష తేడాలు లేకుండా ప్రభుత్వం తో కలిసి పనిచేస్తూ గ్రామాభివృద్ధిపై సంపూర్ణ దృష్టి పెట్టాలని ఆయన కోరారు. గ్రామాభివృద్ధి దేశాభివృద్ధికి ముడిపడి ఉందని, ఎంపీ, ఎమ్మెల్యే నిధులతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమర్థంగా వినియోగించుకోవాలన్నారు.

**ఐదేళ్ల ప్రణాళికతో ఆదర్శ గ్రామాల నిర్మాణం:**

ప్రతి గ్రామం ఐదేళ్ల అభివృద్ధి ప్రణాళికను రూపొందించుకుని గ్రామసభలలో ప్రజల అభిప్రాయాలతో అమలు చేయాలని సూచించారు. నిధుల సమీకరణలో కొత్త మార్గాలు అన్వేషించాలి, గ్రామం నుంచి ఎదిగి వచ్చిన దాతల సహకారం పొందాలి, గ్రామీణ పరిశ్రమలు, చేతివృత్తులను ఆధు



నీకరించి ఉపాధి అవకాశాలు పెంచాలన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ఆర్థికాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.

**సమదృష్టి, సహజ వనరుల సంరక్షణ కీలకం:**

గ్రామంలోని అన్ని వర్గాల ప్రజల పట్ల సమదృష్టితో వ్యవహరించాలన్నారు. నీటి సంరక్షణ, వన సంరక్షణ, పంటలు, చెరువుల ద్వారా గ్రామ ఆదాయం పెంచడంపై దృష్టి పెట్టాలని సూచించారు. గుడి, బడి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశువుల ఆసుపత్రుల సంరక్షణతో పాటు గ్రామాన్ని మత్తు పదార్థాలు, డ్రగ్స్, గంజాయి వంటి విష సంస్కృతుల నుంచి కాపాడాల్సిన బాధ్యత సర్పంచులదేనన్నారు. మహిళలు, యువత గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పేరుపల్లి సాయిబాబా, ముదిరాజ్ సంఘం మండల ఉపాధ్యక్షులు నీల సిద్ధిరాములు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి గోనే శ్రీకాంత్ ముదిరాజ్, యూత్ ఉపాధ్యక్షులు నీల రవి ముదిరాజ్, జనుముల పోచయ్య ముదిరాజ్, సంఘం సభ్యులు ప్రశాంత్ ముదిరాజ్, వెల్లుట్ల సంతోష్ కుమార్ ముదిరాజ్, పోచయ్య ముదిరాజ్, ధర్మారెడ్డి సర్పంచ్ ముదిరాజ్, ముదిరాజ్ సర్పంచులు చంద్రశేఖర్ ముదిరాజ్ (మౌలాన్ ఖేడ్), నాయిక మంజుల సాయిలు (లక్ష్మాపూర్), మైసయ్య ముదిరాజ్ (మీసానిపల్లి), చెన్నగోని రాధ నాగరాజు (సాతెల్లి), ఎర్రుల లక్ష్మీ మైసయ్య (మల్లయ్యపల్లి), దేవదత్తు (అల్మాజీపూర్), వనిత సాయిరాం (రేపల్లెవాడ) తో పాటు ఉపసర్పంచులు లింగంపల్లి సాయిలు, పుట్ట ప్రశాంత్ ముదిరాజ్, మద్దూరి భాగయ్య ముదిరాజ్, జక్కుల శకుంతల పర్వయ్య ముదిరాజ్, మైలారం భాను ప్రసాద్ ముదిరాజ్, తదితర వార్డు సభ్యులు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ముదిరాజ్ ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం

## - ఐక్యతతోనే సామాజిక అభివృద్ధి సాధ్యం

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి:**

ముదిరాజ్ కుల బాంధవుల ఆత్మీయ కలయిక మరియు నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ముదిరాజ్ కులస్థులు రాజకీయంగా, సామాజికంగా ఎదగాలనే ఆకాంక్షతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య నాయకులు పాల్గొని నూతన ప్రజా ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథుల సందేశంఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు విఠల్ ముదిరాజ్ మాట్లాడుతూ, ముదిరాజ్‌లు ఐక్యమత్యంతో ఉన్నప్పుడే రాజకీయంగా తగిన గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ఎన్నికైన ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.బీసీ రాష్ట్ర కార్యదర్శి సాయిబాబా ముదిరాజ్ గారు మాట్లాడుతూ, బహుజన వర్గాల్లో ముదిరాజ్‌ల పాత్ర కీలకమని, కింది స్థాయి నుంచి నాయకత్వం బలోపేతం కావాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు.పాల్గొన్న ప్రముఖులుఈ వేడుకలో సర్పంచ్ మరియు ఉప సర్పంచ్‌లకు పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో:
- సిద్ధయ్య ముదిరాజ్
- కిష్టయ్య ముదిరాజ్
- దుర్గేష్, బాలయ్య
- సాయిలు, వెంకన్న

మరియు వివిధ గ్రామాల నుంచి వచ్చిన ముదిరాజ్ సంఘం నాయకులు, యువత



పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కార్యక్రమ ముఖ్యాంశాలు
- ఐక్యత: కుల బాంధవులందరూ కలిసికట్టుగా ఉండి ఒకరికొకరు సహకరించుకోవాలని తీర్మానించారు.
- సేవా భావం: పదవులు బాధ్యతలతో కూడుకున్నవని, పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని నేతలు సూచించారు.తమ సామాజిక వర్గ ప్రతినిధులను గౌరవించుకోవడం పట్ల స్థానిక ముదిరాజ్ సోదరులు సంతోషం వ్యక్తం చేశారు.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజున కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య లో హైదరాబాద్ నుండి నిర్మల్ వెళ్తులు మార్గమధ్యంలో కామారెడ్డి బైపాస్ రోడ్డులో గల ఒక హోటల్లో వారికి ఘన స్వాగతం పలికారు. సందర్భంగా వారు ఇక్కడ అల్పాహారం చేసిన అనంతరం తిరిగి నిర్మల్ బయలుదేరి వెళ్ళిపోయారు. వారికి స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి , కామారెడ్డి బిజెపిజిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజులు, బాణాల లక్ష్మారెడ్డి ఇతర బిజెపి నాయకులు వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గ ఇన్చార్జీలు కలిసి కట్టుగా పనిచేసి బిజెపి అభ్యర్థులను గెలిపించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన ఆదేశించారు. తెలంగాణలో రాబోయే రోజుల్లో మున్సిపల్ ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు బాగా వేయాలని దీనికి ఇన్చార్జీలు ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాల్సి ఉంటుంది. అల్పాహారం అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో పాటు ఎమ్మెల్సీ మల్కా కొమరయ్యలు నిర్మల్ బయలుదేరి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి గారు జిల్లా బిజెపి అధ్యక్షుడు నీలం చిన్నరాజులు నాయకులు బాణాల లక్ష్మారెడ్డి ఇతర బిజెపి



నాయకులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీస్తు బోధనలు ఆచరణీయం ఎమ్మెల్యే ముప్పిడి







**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి మండలం తుపాకులగూడెం గ్రామంలో ఘనంగా మెగా గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు అంబరానంటాయి ఎఫ్రాయిము, గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, డాక్టర్ బిషప్. . గెడ్డం విలియమ్స్, ఇంట ర్నేషనల్ లీడర్ డాక్టర్ గెడ్డం మనస్సే బాబు ఆధ్వర్యంలో అంతర్జాతీయ సువార్త గాయ కులు జి మధుబాబు అధ్యక్షతన క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు హాజరయ్యారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు విలియమ్స్ మనస్సే బాబుతో కలిసి కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రేమ దయా శాంతికి క్రిస్మస్ ప్రతిక న్నారు మనుషులను ప్రేమించమని ఏసుప్రభు బోధనలు తెలియ జేస్తున్నాయని అందరూ ఆచరిస్తు న్నారని ఎఫ్రాయిము, గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బిషప్ విలియమ్స్ వారి కుమారుడు మనస్సే బాబు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ప్రవేశపెట్టిన పి 4 కార్య క్రమంలో భాగంగా పేద ప్రజలకు ఇల్లు పెన్షన్ విద్యా వైద్యం సహాయ కార్యక్ర మాలు చేస్తున్నారని కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి ఆక్సిజన్ సిలిండర్లు అందజే శారని ఈ సందర్భంగా వారిని శాసనస భ్యులు అభినందించారు. కూటమి ప్రభు త్వం కొవ్వూరు నియోజకవర్గం లో వంద మంది పాస్టర్లకు గౌరవ వేతనం ఇచ్చామని క్రైస్తవ సమస్యలపై కూటమి ప్రాంతం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. బిషప్ డాక్టర్ గెడ్డం విలియమ్స్ మాట్లాడుతూ క్రైస్తవ సోదరులందరికీ క్రిస్మస్ శు భాకాంక్షలు తెలియజేశారు ఏసు జననం మానవాళికి శాంతి ప్రేమ సేవా మార్గానికి ప్రతీకగా నిలిచిందని తెలియజేశారు. గెడ్డం మనస్సే బాబు మాట్లాడుతూ క్రైస్తవ సోదరులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు ఏసుక్రీస్తు జననంతో ప్రపం చానికి ప్రేమ శాంతి సమానత్వాన్ని దయ కలిగాయని పొరుగు వారిని ప్రేమిం చాలని ఏసు బోధనలు తెలియజేశారని బోధనలు ప్రపంచ శాంతికి సందేశాలు అని అన్నారు రాజమండ్రిలో గల మదర్ మల్టీ స్పెషలిస్ట్ హాస్పిటల్ లో ఎఫ్రాయిము, గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచి తంగా ఓపి అన్ని రకాల పరీక్షల నందు 40% తగ్గింపు హెల్త్ కార్డులను శాసన సభ్యులు ప్రారంభించారు పేద ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని చిలక శ్రీనివాస్ ఆకుమర్తి డేవిడ్ బిషప్ జోషన్ గెడ్డం రాహుల్ వై చిన్నారావు డాక్టర్ ఎన్ ఉషా కిరణ్ కొవ్వూరు నిడదవోలు గోపా లపురం నియోజకవర్గం ఎల్ ఓ సి టీమ్ మెంబర్స్ పాస్టర్లు దైవజనులు సేవకులు 3 వేల మంది పాల్గొన్నారు వచ్చిన వారికి విందు ఏర్పాటు చేశారు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. అనంతరం బిషప్ డాక్టర్ విలియమ్స్ అందరి అభివృద్ధి ఆరోగ్యం కోసం ప్రత్యేక ప్రార్థన చేశారు.

# రాజమండ్రి పార్లమెంటరీ టిడిపిపార్టీ కార్యదర్శి గా కళాధర్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : తెలుగుదేశం పార్టీ తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి పార్లమెంటరీ పార్టీ కార్యదర్శిగా కొవ్వూరు మండలం వేములూరు కు చెందిన సీనియర్ నాయకులు మరపట్ల కళాధర్ చక్రవర్తి నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు గురువారం టీడీపీ అధిష్టానం నుంచి ఆదేశాలు అందాయని కళాధర్ తెలిపారు. కళాధర్ చక్రవర్తి సుదీర్ఘ కాలం టీడీపీలో కొనసాగుతున్నారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఆయనకు కొవ్వూరు నియోజకవర్గంలో మంచి పట్టుంది. గతంలో కళాధర్ తల్లి వేములూరు గ్రామ సర్పంచ్ గా పనిచేశారు. ప్రస్తుతం కొవ్వూరు నియోజక వర్గ క్లస్టర్ ఇంచార్జి గా పనిచేస్తున్నారు. వివిధ హోదాల్లో పనిచేసిన ఆయన నియామకం పట్ల కొవ్వూరు నియోజక వర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంఠమణి రామకృష్ణ, నాయకులు సూరపనేని చిన్ని, మద్దిపట్ల శివరామకృష్ణ తో పాటు పలువురు కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేసారు.



# రంగా ఆశయాలను నెరవేర్చుటకు కృషి చేస్తా

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : స్వర్గీయ వంగవీటి మోహన రంగా ఆశయ సాధన కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని వంగవీటి ఆశ కిరణ్ అన్నారు కొవ్వూరు మండలం కాపవరం దొమ్మేరు కొవ్వూరు పట్టణంలో ఉన్న వంగవీటి మోహన రంగా విగ్రహా లకు రంగా 37వ వర్ధంతి సందర్భంగా శు క్రవారం రంగ కుమార్తె వంగవీటి ఆశ కిరణ్ పూలమాల వేసి నివాళి అర్పిం చారు. ఆమెకు కాపవరంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షరాలు అమర్జహ బేగ్ మహమ్మద్ ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేసి పలు విషయాలు చర్చించారు అనంతరం ఆమె మాట్లా డుతూ రాధా రంగా మిత్రమండలిని రాష్ట్రవ్యా ప్తంగా బలోపేతం చేసేందుకు పర్యటి స్తున్నను.ఏ రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వడం లేదు, ఏ రాజకీయ పార్టీలోనూ చేరే ఉద్దేశం లేదు అని సోషల్ మీడియాలో వస్తున్న ఊహాగానాలన్నీ కల్పితాలే.. కాపు లందరినీ ఏకతాటిపై తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నా..రంగా పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేశారు.రంగా ఆశయాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి ఆయన ఆశయ సాధన కోసం అందరూ కలిసికట్టుగా పనిచే యాలని అన్నారుఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు దొడ్డ సారథి, బోడపాటి ముత్యాలరావు, అడ్డగర్ల వీరస్వామి, నాగళ్లపాటి శ్రీనివాస్, దేగల రాము ఆవుల వాసు, కోయిల భాస్కర్ ఎర్రంశెట్టి తిలక్, అడ్డూరి సుబ్బారావు మురకొండ శ్రీనివాస్ జొన్నల రాంబాబు గూడుపు ప్రసాద్ ఎర్రగోపాల శ్రీను కాపు సంఘ నాయకులు పాల్గొన్నారు.



# ఇసుక ర్యాంప్ ఫిర్యాదు పై విచారణ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం నుండి పీజీఆర్ఎస్ మీకోసంలో వచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా మైనింగ్ శాఖ అధికారులు గోదావరి ఒడ్డున గల ఆంజనేయ స్వామి ఆలయం, ఇసుక ర్యాంపు వద్ద సర్వే నిర్వహించారు. జిల్లా మైన్స్ సర్వేయర్ శ్రీనివాస్, మైనింగ్ ఆర్ఐ జ్యోతి, టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ కె ఆంజనేయులు తదితరులు మండల రెవెన్యూ అధికారులతో కలిసి సర్వే చేసి వివరాలను సేకరించారు. జిల్లా అధికారులకు నివేదిక అందజేయడం జరుగుతుందన్నారు. గ్రామానికి చెందిన తైలం ప్రసాద్ అనే వ్యక్తి ఇసుక ర్యాంపు వల్ల స్వర్గధామనికి వెళ్లడానికి ఇబ్బందులు కలుగుతున్నామని, తదితర వివరాలుతో ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపై గ్రామ సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు మాట్లాడుతూ ఆంజనేయ స్వామి గుడి సర్వే నెంబర్293/1లో ఉందని ఆలయం పై కోర్టులో వేసారని అన్నారు. దీనిపై అధికారులు తేల్చాల్సి ఉందని అన్నారు. అయితే ర్యాంపులో ఇసుక తవ్వకాలకు డ్రెజ్జర్లకు అనుమతి లేదని అధికారులు చెబుతున్నారని డ్రెజ్జింగ్ చేస్తే తమకు సమాచారం ఇవ్వాలని తెలిపారని అన్నారు. డ్రెజ్జింగ్ చేస్తే అధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు.



# బాధిత కుటుంబానికి జీవిత బీమా సొమ్ము అందజేత

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు అతి తక్కువ ప్రీమియంతో ఎక్కు వ బోనస్ ఇచ్చే ప్రభుత్వ సంస్థ తపాలా శాఖ మాత్రమే అని, పోస్టల్ బీమా తో కుటుంబ రక్షణ ఉంటుందని తపాలా శాఖ తాడేపల్లిగూడెం సూపరింటెండెంట్ ముత్యా ల శ్రీనివాస్ అన్నారు. ఇటీవల రోడ్ ప్రమా దం లో మృతి చెందిన ఆరేపల్లి అనిల్ కుమార్ కుటుంబానికి శుక్రవారం తూర్పు గోదావరి జిల్లా ఐ పంగిడి గ్రామంలో సబ్ పోస్ట్ ఆఫీసులో బీమా సొమ్ము 5 లక్షల 22 వేల 827 రూపాయల చెక్ ను నామినీ ఆరేపల్లి భాగ్య లక్ష్మీ కి సూపరింటెండెంట్ ముత్యాల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ గోశాల నాగార్జున చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనిల్ కుమార్ పోస్టల్ శాఖలో 5 లక్షల జీవిత బీమా తీసుకున్న తర్వాత ప్రమాదవశాత్తు రోడ్ ప్రమాదం లో మరణించారని, 5 లక్షల పాలసీ కి సంబంధించి ఆయన పది నెలలలో కట్టింది 29 వేల 750 రూపాయలు మాత్రమేనని, భీమా వలన వాళ్ళ కుటుం బానికి 5 లక్షలకు మించి ఆర్థిక భరోసా ఇవ్వడం జరిగిందని తెలిపారు. భారత దేశంలో ఇన్స్యూరెన్స్ రంగంలో తపాలా భీమా ఒక లక్ష నుంచి 50 లక్షల వరకు తీసుకోవచ్చు అని అన్నారు. ఈ అవ కాశాన్ని ప్రజలు అందరూ వినియో గించు కుని కుటుంబం పట్ల తమ బాధ్యత ని నిలుపుకోవాలని, మరిన్ని వివరాలకు దగ్గరలోని పోస్ట్ ఆఫీస్ ని సంప్రదించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో నిడదవోలు తపాలా శాఖ ఇనస్పెక్టర్ శ్రీకాంత్, డెవలప్మెంట్ అధికారి ఎం గోపి, ఎం సుమన్, ఐ పంగిడి పోస్టు మాస్టర్ ఎం సూర్యనారాయణ బాబు, ఖాతాదారులు పాల్గొన్నారు.



# వంగవీటి ఆశయ సాధనకు కృషి చేయాలి

**కొవ్వూరు నీలగిరి వార్త, ప్రతినిధి**

తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో వంగవీటి మోహనరంగా వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం రాగు వీర్రాజు ముత్యాలరావు ఆధ్వర్యంలో నిర్వహించారు రంగా గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు . పేదల పక్షపాతిగా వంగవీటి మోహనరంగా అనేక అభివృద్ధి సేవా కార్యక్రమాలు చేపట్టారని రంగా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిద్ధ రామకృష్ణ సుబ్బారావు కామిశెట్టి బాబ్జి పడాల వెంకట్రావు గంగరాజు పోశయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# సాయిబాబా తత్వం ప్రతి ఒక్కరూ ఆచరించాలి

**కొవ్వురు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి బాబా అంటే ప్రేమ కు ప్రతిరూ పమని, కొడుకు పట్ల అమ్మ కున్న ప్రేమ కంటే, తనను పిలిచే భక్తులపై అపార ప్రేమ ను కురిపించే గొప్ప దైవమని మైనం పాటి ప్రసాద్ అనే వక్త తన ప్రసంగం లొ పేర్కొన్నారు. తాళ్లపూడి మండలం బల్లి పాడు గ్రామం శ్రీ కాకర్ల రామయ్య కల్యాణ మండపం లో షిర్డీ సాయి సేవ దళ్ అద్వర్యం లో చేపట్టిన సాయి భక్త సమ్మే ళనం అనే కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమం లో పాల్గొన్న పలువురు వక్తలు సాయి తత్వాన్ని తెలిపే ప్రవచనాలు చేశారు. సాయి ఆలయాల నిర్వాహకులు ధనుంజయ మాట్లాడుతూ బాబా గురించి విమర్శించే వాళ్ళ ను ఎదుర్కొనేందుకు సాయి భక్తులు అంతా ఏకం అవ్వాల్సిన అవసరం ఉందని, ఆ సమయం ముం దుందని, దానికోసం సాయి భక్తులంతా సిద్ధంగా ఉండాలని అన్నారు. సాయి దైవమని కొందరు, దైవం కాదని మన మ తం కాదని హిందువని ముస్లిం అని ఎంతో మంది తల్లులు కలిసి అందించే ప్రేమను బాబా ఒక్కరే అందించ గల మహోన్నత వ్యక్తి అని, సాయి ని విమర్శించే ఎవ రికైనా ధీటుగా సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. బాబా చెప్పిన శ్రద్ధ, సభూరి అన్న విధానాన్ని పాటించాలని, సాటి వారి పట్ల జాలి దయ కలిగి ఉండాలని, ప్రతి ఇంటా సాయి సచ్చరిత్ర ఉండాలని, చదివి సాయి తత్వాన్ని అర్థం చేసుకోవాలని అన్నారు. రాజమండ్రి సాయి సేవకులతో నిర్వహించిన ప్రత్యేక హారతి కార్యక్రమం ఒకటి అందర్నీ ఆకట్టుకుంది. పిప్పాళ్ళ ప్రసాద్ వేణు గానం విశేషంగా ఆకట్టుకుంది.



# చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లీ



బ్యాటింగ్‌లో దుమ్మురేపుతున్న విరాట్ కోహ్లీ రికార్డుల మోత మోగిస్తున్నాడు. మరో వరల్డ్ రికార్డ్‌ను తన పేరిట లిఖించుకున్నాడు. లిస్ట్-ఏ క్రికెట్‌లో అత్యంత వేగంగా 16 వేల పరుగుల మైలురాయి అందుకున్న కోహ్లీ.. తాజాగా అత్యధిక యావరేజ్ కలిగిన బ్యాటర్‌గా చరిత్రకెక్కాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గ్రౌండ్‌లో గుజరాత్‌తో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో కోహ్లీ ఈఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ తరపున బరిలోకి దిగిన విరాట్ కోహ్లీ 61 బంతుల్లో 13 ఫోర్లు, సిక్స్‌తో 77 పరుగులు చేసాడు. గుజరాత్ బౌలర్ విశాల్ జైస్వాల్ బౌలింగ్‌లో స్టంప్ ఔట్‌గా వెనుదిరిగి తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు. ప్రస్తుతం కోహ్లీ లిస్ట్-ఏ క్రికెట్‌లో 57.87 సగటుతో 16,207 పరుగులు చేశాడు. లిస్ట్ క్రికెట్ చరిత్రలోనే ఇది అత్యధిక బ్యాటింగ్ యావరేజ్. ఈ క్రమంలో కోహ్లీ ఆస్ట్రేలియా లోయర్ మిడిలార్డర్ బ్యాటర్ మైఖేల్ బేవన్ రికార్డ్‌ను అధిగమించాడు. మైఖేల్ బేవన్ 57.86 సగటుతో 15,103 పరుగులు చేశాడు.లిస్ట్-ఏ క్రికెట్‌లో అత్యధిక బ్యాటింగ్ యావరేజ్ కలిగిన బ్యాటర్ల జాబితాలో విరాట్ కోహ్లీ అగ్రస్థానంలో ఉన్నాడు. 344 మ్యాచ్‌లు.. 331 ఇన్నింగ్స్‌ల్లో కోహ్లీ 57.87 సగటుతో 16,207 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా ఆటగాడు మైఖేల్ బేవన్ 427 మ్యాచ్‌లు, 385 ఇన్నింగ్స్‌ల్లో 57.86 సగటుతో 15,103 పరుగులు చేయగా.. ఇంగ్లండ్ బ్యాటర్ సామ్యూల్ హైన్ 62 ఇన్నింగ్స్‌ల్లో 57.76 సగటుతో 3004 రన్స్ నమోదు చేశాడు. చతేశ్వర్ పుజారా 127 ఇన్నింగ్స్‌ల్లో 57 సగటుతో 5759, రుతురాజ్ గైక్వాడ్ 89 ఇన్నింగ్స్‌ల్లో 56.68 సగటుతో 4648 పరుగులతో తర్వాతి స్థానంలో కొనసాగుతున్నారు.ఆంధ్రతో జరిగిన తొలి విజయ్ హజారే మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ(133) సెంచరీతో చెలరేగిన విషయం తెలిసిందే. ఈ ఇన్నింగ్స్‌తో 16వేల పరుగుల మైలురాయి అందుకున్న కోహ్లీ.. ఈ ఘనతను అందుకున్న రెండో బ్యాటర్‌గా.. నాలుగో ఆసియా ప్లేయర్‌గా.. ఓవరాల్‌గా 9వ ఆటగాడిగా నిలిచాడు. అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించి సచిన్ టెండూల్కర్ రికార్డ్‌ను బ్రేక్ చేశాడు.

# 2025 వన్డేల్లో హైయ్యెస్ట్ రన్ స్కోరర్స్ గా రోహిత్, విరాట్

విరాట్ 2025 సంవత్సరం ముగింపునకు వచ్చేసింది. ఈ ఏడాదిలో ఇంకో ఆరు రోజులే మిగిలి ఉన్నాయి. అయితే క్రికెట్ పరంగా ఈ సంవత్సరం స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ అభిమానులకు నిరాశ మిగిల్చింది. అనూహ్యంగా ఈ ఇద్దరు స్టార్లు టెస్టుల్లోంచి తప్పుకోవడమే అందుక్కారణం. అయితే టెస్టుల నుంచి రిటైరైన తర్వాత రో-కో వన్డేల్లో కొనసాగుతూ అత్యుత్తమంగా ఆడుతున్నారు.గత రెండు నెలల్లో జరిగిన ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా సిరీస్‌ల్లోనూ విరాట్, రోహిత్ రాణించారు. ఆసీస్ సిరీస్‌లో రోహిత్, సౌతాఫ్రికా సిరీస్‌లో విరాట్ కోహ్లీ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'లుగా ఎంపికైయ్యారు. అయితే ఈ ఏడాది ఈ ఇద్దరూ తక్కువ వన్డేలే ఆడినా, అద్భుతంగా రాణించారు. 2025లో ఏకంగా ప్రపంచంలోనే వన్డేల్లో అత్యధిక పరుగులు బాదిన టాప్ -10 లిస్ట్‌లో చోటు దక్కించుకున్నారు. ఈ లిస్ట్‌లో భారత్ నుంచి ప్లేస్ దక్కించుకున్న ఆటగాళ్లు ఈ ఇద్దరే కావడం విశేషం. అయితే ఈ క్యాలెండర్ ఇయర్‌లో ప్రపంచంలోని ఏ బ్యాటర్ కూడా 1000 పరుగుల మార్క్ అందుకోకపోవడం గమనార్హం. ఈ లిస్ట్‌లో ఇంగ్లాండ్ సీనియర్ బ్యాటర్ జో రూట్ టాప్ ప్లేస్‌లో ఉన్నాడు. అతడు 15 ఇన్నింగ్స్‌ల్లో 57.71 యావరేజ్‌తో 808 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలు, నాలుగు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 2025 ఏడాదిలో విరాట్ కోహ్లీ వన్డేల్లో అత్యుత్తమంగా ఆడాడు. దీంతో టీమ్‌ఇండియాలో అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్‌గా నిలిచాడు. 2025లో విరాట్ మొత్తం 13 ఇన్నింగ్స్‌ల్లో 651 పరుగులు చేశాడు. ఇందులో 3 సెంచరీలు, 4 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. రీసెంట్‌గా సౌతాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌లో విరాట్ 303 పరుగులు బాది ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. ఇక ఈ ఏడాది అత్యధిక పరుగులు బాదిన బ్యాటర్ల లిస్ట్‌లో 8వ స్థానంలో ఉన్నాడు. ఏడాది ఆరంభంలో ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో ఆకట్టుకున్న రోహిత్ ఆ తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీలో కాస్త ఇబ్బంది పడ్డాడు. అయితే ఆ టోర్నీ ఫైనల్‌లో హాఫ్ సెంచరీతో మళ్లీ టచ్‌లోకి వచ్చాడు. ఇక ఈ అక్టోబర్‌లో జరిగిన ఆస్ట్రేలియా సిరీస్‌లో సెంచరీ, హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. ఆ తర్వాత సౌతాఫ్రికా సిరీస్‌లోనూ రెండు అర్ధ శతకాలతో రాణించాడు.



# చరిత్ర సృష్టించేందుకు అడుగు దూరంలో స్మృతి మంధాన




**భారత మహిళా క్రికెట్ జట్టు స్టార్ ఓపెనర్, వైస్ కెప్టెన్ స్మృతి మంధాన అంతర్జాతీయ క్రికెట్లో సరికొత్త మైలురాయిని అధిగమించేందుకు సిద్ధంగా ఉంది. శ్రీలంకతో నేడు (డిసెంబర్ 26) జరగనున్న మూడో టీ20 మ్యాచ్‌లో ఆమె మరో 28 పరుగులు చేస్తే.. అంతర్జాతీయ కెరీర్‌లో 10,000 పరుగుల క్లబ్‌లో చేరిన రెండో భారత మహిళా క్రికెటర్‌గా చరిత్ర సృష్టించనుంది.ఇండియా తరపున ఇప్పటివరకు దిగ్గజ క్రికెటర్ మిథాలీ రాజ్ మాత్రమే 10 వేల పరుగుల మార్కును అందుకున్నారు. మిథాలీ తన సుదీర్ఘ కెరీర్లో 10,868 పరుగులు సాధించారు. ఇప్పుడు స్మృతి మంధాన ఈ రికార్డును అందుకుంటే ఈ ఘనత సాధించిన రెండో భారతీయ క్రీడాకారిణిగా నిలుస్తుంది. ప్రపంచవ్యాప్తంగా చూస్తే ఇప్పటివరకు కేవలం ముగ్గురు మహిళా క్రికెటర్లు (మిథాలీ రాజ్, సూజీ బేట్స్, షార్లెట్ ఎడ్వర్డ్స్) మాత్రమే ఈ మైలురాయిని చేరుకున్నారు. స్మృతి మంధాన ఈ జాబితాలో నాలుగో స్థానంలో నిలవనుంది.శ్రీలంకతో తిరువనంతపురంలోని గ్రీన్ ఫీల్డ్ స్టేడియంలో నేడు మూడో టీ20 జరగనుంది. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు జరిగిన రెండు మ్యాచ్‌లలో స్మృతి ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది (తొలి మ్యాచ్‌లో 25, రెండో మ్యాచ్‌లో 14 పరుగులు). అయితే, కీలకమైన మూడో మ్యాచ్‌లో ఆమె ఫామ్‌లోకి వచ్చి ఈ అద్భుత రికార్డును నెలకొల్పుతుందని అభిమానులు ఆశిస్తున్నారు. నేటి మ్యాచ్‌లో స్మృతి మంధాన ఈ ఘనత సాధిస్తే, భారత క్రికెట్ చరిత్రలో ఆమె పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడుతుంది.**

# చరిత్ర సృష్టించిన విఘ్నేష్

పుతుర్ ఐపీఎల్ 2026 సీజన్ వేలానికి ముందు ముంబై ఇండియన్స్ వదిలేసిన యువ స్పిన్నర్ విఘ్నేష్ పుతుర్ చరిత్ర సృష్టించాడు. క్రికెట్ చరిత్రలోనే కని విని ఎరుగని రికార్డ్ అందుకున్నాడు. లిస్ట్-ఏ క్రికెట్‌లో ఒకే మ్యాచ్‌లో అత్యధిక క్యాచ్‌లు అందుకున్న ఆటగాడిగా నిలిచాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో విజేష్ పుతుర్ ఈ ఫీట్ సాధించాడు.ఈ టోర్నీలో భాగంగా బుధవారం త్రిపురతో జరిగిన మ్యాచ్‌లో కేళర తరపున బరిలోకి దిగిన విఘ్నేష్ పుతుర్.. ఉదియన్ బోస్, స్రిదమ్ పాల్, స్వప్నిల్ సింగ్, సౌరభ్ దాస్, అభజిత్ సర్కార్, వికి సహా క్యాచ్‌లు అందుకున్నాడు. మొత్తం 6 క్యాచ్‌లు అందుకొని వరల్డ్ రికార్డ్ నమోదు చేశాడు. లిస్ట్-ఏ క్రికెట్‌లో ఒక మ్యాచ్‌లో ఓ ఆటగాడు ఆరు క్యాచ్‌లు అందుకోవడం ఇదే తొలిసారి.ఇప్పటి వరకు లిస్ట్-ఏ క్రికెట్‌లో ఓ ఆటగాడు ఐదు క్యాచ్‌లు అందుకోవడమే రికార్డు. కానీ 6 క్యాచ్‌లతో విఘ్నేష్ సరికొత్త చరిత్రను లిఖించాడు. ఈ క్రమంలో విఘ్నేష్ పుతుర్.. జాంటీ రోడ్స్, బ్రాడ్ యంగ్, పీటర్ హాండ్‌స్కోంబ్, అరీన్ సంగ్మా, హ్యారీ బ్రూక్‌ల రికార్డును బద్దలు కొట్టాడు.1993లో సౌతాఫ్రికా దిగ్గజం జాంటీ రోడ్స్ వెస్టిండీస్‌తో మ్యాచ్‌లో 5 క్యాచ్‌లు అందుకోగా.. బ్రాడ్ యంగ్(2002), హాండ్‌స్కోంబ్(2023), అరీన్ సంగ్మా(2025), హ్యారీ బ్రూక్(2025) ఈ రికార్డ్‌ను సమం చేశారు. 32 ఏళ్లుగా చెక్కుచెదరకుండా ఉన్న ఈ రికార్డ్‌ను విఘ్నేష్ పుతుర్ తాజాగా 6 క్యాచ్‌ల పట్టి అధిగమించాడు.ఈ మ్యాచ్‌లో కేరళ 145 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన కేరళ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 348 పరుగుల భారీ స్కోర్ చేసింది. విష్ణు వినోద్(102) సెంచరీ బాదగా.. బాబా అపరజిత్(64), రోహన్(94) హాఫ్ సెంచరీలతో రాణించారు. అనంతరం త్రిపుర 36.5 ఓవర్లలో 203 పరుగులకు కుప్పకూలింది.






# దండోరాను ఆదరించండి

## ప్రేక్షకులకు నటుడు శివాజీ వినతి

'దండోరా'ను ఆదరించిన ప్రేక్షకులకు చిత్రబృందం ధన్యవాదాలు తెలిపింది. థియేటర్‌లో ఆడియన్స్ స్పందన చూస్తుంటే గూస్‌బంప్స్ వచ్చాయని దర్శకుడు మురళీకాంత్ అన్నారు. పల్లె కథగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'దండోరా' పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. తాజాగా చిత్రబృందం సక్సెస్‌మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా నటుడు శివాజీ మాట్లాడుతూ.. 'కొన్ని తరాలకు ఒకసారి ఇలాంటి సినిమా వస్తుంది. రెండురోజుల ముందు ప్రీమియర్స్ పడిన్లైతే కలెక్షన్లు వేరేలా ఉండేవి. సెన్సార్ వల్ల విడుదల ఆలస్యమైంది. 'దండోరా' గురించి 2026 మొత్తం కూడా మాట్లాడుకుంటారు. విదేశాల్లో కూడా మంచి ఆదరణ లభిస్తోంది. ఈ సినిమా షూటింగ్ జరుగుతున్నన్ని రోజులు నేను నిద్రపోయింది కేవలం రెండు గంటలే. ఎందుకంటే ముఖం ఉబ్బుగా ఉండాలని నిద్ర మానుకున్నాను. సినిమా మొత్తం నిద్రముఖంలానే ఉంటుంది. నా పాత్రకు నేను అలా కనిపించకపోతే డైరెక్టర్ దెబ్బతింటాడు. నిద్రమానుకోమని డైరెక్టర్ నాకు చెప్పలేదు.. కానీ, నేనే అలా చేశా. సినిమా కోసం ప్రతి ఆర్టిస్టు ప్రాణం పెడతారు. అలా చేసిన సినిమానే 'దండోరా'. దయచేసి నా వ్యక్తిగత విషయాల వైపు వెళ్లకండి. నేను వాటి గురించి విడిగా చూసుకుంటాను. వాటివైపు వెళ్లకుండా ఈ సినిమాను ప్రమోట్ చేయండి. లేదంటే ఆ నింద నేను మోయాల్సి వస్తుంది. ఈ సినిమా గురించి మాత్రమే మాట్లాడండి. కావాలంటే నేను థియేటర్‌కు వస్తాను. ఏం మాట్లాడాలన్నా నేను థియేటర్‌లో మాట్లాడతాను. మంచి సినిమాను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రతి ఆర్టిస్టుకు ఉంటుంది' అని అన్నారు. నేను మూడేళ్లుగా 'దండోరా' కోసం కష్టపడ్డాను. ఆ శ్రమకు తగిన ఫలితం స్క్రీన్‌పై కనిపించింది. డిసెంబర్ 25న చాలా సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. కథపై మాకున్న నమ్మకంతోనే పోటీకి భయపడకుండా విడుదల చేశాం. ఇది మూడున్నరేళ్ల కష్టం. ఈవెంట్‌లలో రెండుమూడు మాటలు దొర్లితే వాటి ఆధారంగా సినిమాను జడ్జ్ చేయకండి' అని దర్శకుడు మురళీకాంత్ కోరారు. థియేటర్‌కు వచ్చి సినిమా చూసి అభిప్రాయాన్ని తెలపాలన్నారు.




# కలెక్షన్లలోనూ ఛాంపియన్

యంగ్ హీరో రోషన్ నటించిన తాజా చిత్రం 'ఛాంపియన్' థియేటర్లలో సూపర్ జోష్‌తో దూసుకెళ్తోంది. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా 25న ప్రేక్షకుల ముందుకు రాగా, ఫస్ట్ షో నుంచే పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. దీంతో బాక్సాఫీస్ వద్ద 'ఛాంపియన్' కలెక్షన్స్ భారీగా నమోదు అవుతున్నాయి. ముఖ్యంగా రోషన్ కెరీర్‌లోనే ఈ సినిమాకు బెస్ట్ ఓపెనింగ్స్ రావడం విశేషంగా మారింది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, కేవలం నైజాం ఏరియాలోనే రూ. 2 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. ఇక వరల్డ్ వైడ్ ఫస్ట్ డే కలెక్షన్స్ దాదాపు రూ. 4.5 కోట్ల గ్రాస్ వరకు చేరి అందరిని ఆశ్చర్యపరిచింది. రోషన్ గత చిత్రాలతో పోలిస్తే ఇదే అతడి కెరీర్‌లో అత్యధిక ఓపెనింగ్ రికార్డ్‌గా నిలిచింది. ఈ సినిమాకు స్వప్న సినిమాస్ వంటి పెద్ద బ్యానర్ సపోర్ట్, దర్శకుడు ప్రదీప్ అద్వైతం అందించిన పవర్‌ఫుల్ టేకింగ్ ప్రధాన బలాలుగా నిలిచాయి. అలాగే మలయాళ బ్యూటీ అనస్వరా రాజన్ నటనకు ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు లభిస్తున్నాయి. కథ, యాక్షన్ సీక్వెన్సులు, ఎమోషనల్ ఎలిమెంట్స్ సమతుల్యంగా ఉండటంతో సినిమా చూసినవాళ్లు బాగుందని చెప్పడం వల్ల వర్డ్ ఆఫ్ మౌత్ బలంగా స్ప్రెడ్ అవుతోంది. సోషల్ మీడియాలో కూడా 'ఛాంపియన్'కు పాజిటివ్ బజ్ కొనసాగుతోంది. రివ్యూలు అనుకూలంగా రావడంతో టికెట్ బుకింగ్స్ వేగంగా పెరుగుతున్నాయి. ఈ ప్రభావంతో వీకెండ్ కలెక్షన్స్ మరింత పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సంగీత దర్శకుడు మిక్కీ జె మేయర్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకి మరింత ఎనర్జీని అందించగా, మురళీ శర్మ, సంతోష్ ప్రతాప్ వంటి నటుల పర్ఫార్మెన్స్‌లు కథకు అదనపు బలం చేకూర్చాయి. మొత్తం మీద 'ఛాంపియన్' సినిమా రోషన్ కెరీర్‌లో ఒక కీలక మైలురాయిగా నిలుస్తూ, బాక్సాఫీస్ వద్ద జెట్ స్పీడ్‌లా దూసుకెళుతుంది.

# దరుంధర్ కలెక్షన దూకుడు

## వెయ్యికోట్ల క్లబ్‌లో చేరిన మూవీ




**బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటించిన 'ధురంధర్' బాక్సాఫీస్ వద్ద చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. తాజాగా ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరి భారతీయ సినిమా రికార్డులను తిరగరాసింది. విడుదలైన కేవలం 21 రోజుల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 1006.7 కోట్ల వసూళ్లను సాధించినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఇప్పటివరకు ఇండియాలో రూ. 789.18 కోట్ల గ్రాస్ (రూ. 633.5 కోట్ల నెట్) వసూళ్లు రాబట్టిన ఈ చిత్రం ఓవర్సీస్ మార్కెట్‌లో రూ. 217.5 కోట్ల మార్కును దాటి దూసుకుపోతోంది. దీంతో అత్యధిక వసూళ్లు సాధించిన మొదటి 10 భారతీయ చిత్రాల జాబితాలో 'ధురంధర్' 9వ స్థానంలో నిలిచింది. అలాగే రణబీర్ కపూర్ 'యానిమల్' రికార్డులను ఈ చిత్రం అధిగమించింది.'ఉరి' వంటి సెన్సేషనల్ హిట్ ఇచ్చిన ఆదిత్య ధర్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. రణ్‌వీర్ సింగ్‌తో పాటు సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, మాధవన్ వంటి దిగ్గజ నటులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటించారు. 1999 కాందహార్ విమానం హైజాక్, 2001 పార్లమెంట్ దాడి వంటి యదార్థ సంఘటనల ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కింది. మరోవైపు ఈ సినిమా సీక్వెల్ వచ్చే ఏడాది మార్చి 19న ఈద్ కానుకగా విడుదల కాబోతుంది. మొదటి భాగం కేవలం హిందీలోనే సంచలనం సృష్టించగా, రెండో భాగాన్ని తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో భారీగా విడుదల చేయనున్నారు.**

# నెట్‌ఫ్లిక్స్‌లో వస్తోన్న మళయాళ మూవీ ఎకో

మలయాళ చిత్ర పరిశ్రమ నుంచి వచ్చే థ్రిల్లర్ సినిమాలకు తెలుగు ప్రేక్షకుల్లో విపరీతమైన క్రేజ్ ఉంటుందన్న విషయం తెలిసిందే. ఇప్పటికే పలు సినిమాలు ఓటీటీ వేదికగా వచ్చి అలరించాయి. అయితే గతేడాది 'కిష్కింధ కాండం' సినిమాతో అందరినీ ఆశ్చర్యపరిచిన దర్శకుడు దిన్జిత్ అయ్యతన్ నుంచి వచ్చిన మరో అద్భుత దృశ్యకావ్యం ఎకో. అలపుజా జింఖానా సినిమాతో సూపర్ హిట్ అందుకున్న యువ నటుడు సందీప్ ప్రదీప్ చిత్రంలో ప్రధాన పాత్రలో నటించగా.. వినీత్, నరైన్ కీలక పాత్రల్లో మెరిశారు. నవంబర్ 21న థియేటర్లలో విడుదలై విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఈ చిత్రం, ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో సందడి చేసేందుకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ఈ చిత్ర డిజిటల్ హక్కులను సొంతం చేసుకుంది. న్యూ ఇయర్ కానుకగా డిసెంబర్ 31 నుంచి ఈ సినిమా మలయాళంతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. కేరళ మరియు కర్ణాటక సరిహద్దులోని కాట్టుకున్ను అనే అటవీ ప్రాంతం నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. అడవిలోని రహస్యాలు, మనుషులు మరియు వన్యప్రాణుల మధ్య ఉండే సున్నితమైన, అంతుచిక్కని బంధం చుట్టూ దర్శకుడు ఈ మిస్టరీని తెరకెక్కించాడు.







# నిరాశపర్చిన మోహన్ లాల్ వృషభ

భాషల హద్దులు దాటి ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న అరుదైన నటుల్లో మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ ఒకరు. సహజమైన నటన, సింపుల్ బాడీ లాంగ్వేజ్, పాత్రలో పూర్తిగా లీనమయ్యే తీరు ఆయనకు ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చిపెట్టాయి. మలయాళంతో పాటు తెలుగు, తమిళం, హిందీ భాషల్లోనూ మోహన్‌లాల్‌కు విశేషమైన అభిమాన వర్గం ఉంది. ఆయన సినిమా అంటే తప్పకుండా కంటెంట్ ఉంటుందనే నమ్మకం ప్రేక్షకుల్లో బలంగా ఉండటంతో, ఆయన నుంచి వచ్చే ప్రతి చిత్రం పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తిని రేకెత్తిస్తుంది. ఈ నేపథ్యంలో క్రిస్మస్ కానుకగా విడుదలైన మోహన్‌లాల్ తాజా చిత్రం 'వృషభ' పై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా విడుదలకు ముందు విడుదలైన టీజర్, ట్రైలర్‌లకు మంచి స్పందన లభించడంతో పాటు, మోహన్‌లాల్‌ను పవర్‌ఫుల్ పాత్రలో చూపిస్తున్నారన్న ప్రచారం సినిమాపై హైప్‌ను పెంచింది. నందకిషోర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో రాగిణి ద్వివేది కీలక పాత్రలో నటించగా, సమర్జిత్ లంకేష్, నయన్ సారిక మరో జంటగా కనిపించారు. అజయ్, వినయ్ వర్మ, భద్రం తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటించారు. డిసెంబర్ 25న మలయాళం, తెలుగులో ఒకేసారి ఈ సినిమాను విడుదల చేశారు.అయితే థియేటర్లలో అడుగుపెట్టిన తర్వాత 'వృషభ' పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారింది. ప్రేక్షకుల నుంచి ఆశించిన స్థాయి స్పందన రాకపోవడంతో పాటు, తొలి రోజు వసూళ్లు ట్రేడ్ వర్గాలను షాక్‌కు గురి చేశాయి. ప్రేక్షకులు